నేటినిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ సోమవారం 26-12-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2021-2023 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి:29 సంచిక: 109 పేజీలు:6 వెల: రూ.1/-

మాస్క్‌లు ధరించండి.. చేతులను శుభ్రం చేసుకోండి.. ప్రధాని మోడీ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:మాస్క్ లు ధరించండి.. చేతులను శుభ్రం చేసుకోవాలని పిలుపునిచ్చారు ప్రధాని మోడీ. పొరుగుదేశం చైనాలో కరోనా కేసులు పెరిగిపోతుండడం పట్ల కేంద్రం ముందస్తు జాగ్రత్త చర్యలను తీవ్రతరం చేసింది. మరోవైపు ఢిల్లీ విమానాశ్రయానికి వచ్చే విదేశీ ప్రయాణికులను ర్యాండమ్ గా పరీక్షిస్తున్నారు. శనివారం సుమారు 25 వేల మంది ప్రయాణికులు రాగా, వారిలో 500 మందిని పరీక్షించారు. ప్రజలు వైరస్ నుంచి సురక్షితంగా ఉండేందుకు వీలుగా నివారణ చర్యలు పాటించాలని మోడీ కోరారు. మన్ కీ బాత్ కార్యక్రమంలో భాగంగా ఆయన సూచన చేశారు.

చాలా దేశాల్లో కరోనా కేసులు పెరిగిపోతుండడాన్ని చూస్తున్నాం. మనం చాలా జాగ్రత్తగా ఉండాలి. మాస్క్ లు ధరించి, చేతులను ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకుంటూ ఉండాలని ప్రధాని కోరారు. మరోవైపు ఆరోగ్య సదుపాయాల సన్నద్ధతను తెలుసుకునేందుకు మంగళవారం నుంచి మాక్ డ్రిల్స్ నిర్వహించాలని అన్ని రాష్ట్రాలను కేంద్ర ఆరోగ్య శాఖ కోరింది. ఒకేసారి కేసులు పెరిగిపోతే వచ్చే రోగులకు చికిత్స అందించేందుకు వీలుగా సదుపాయాలను సిద్ధం చేసుకోవాలని సూచించింది. తగినంత ఆక్సిజన్ నిల్వలు ఉండేలా చర్యలు తీసుకోవాలని, లైఫ్ సపోర్ట్ యాంత్రాల పనితీరును చెక్ చేసుకోవాలని కోరింది.

పాకిస్తాన్లో ఆర్థిక సంక్షోభం.. సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ గగ్గోలు..!

న్యూ డిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);కరోనా తర్వాత ప్రపంచ దేశాలన్నీ తీవ్ర ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొన్నారు. అగ్రరాజ్యం అమెరికా.. యూరప్ దేశాలు ఇప్పటికే ఆర్థిక మాంద్యంపై తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆయా దేశాలు ఆర్థిక వ్యవస్థ మరింత పతనం కూడా చర్యలు చేపడుతున్నాయి. అయినప్పటికీ కొన్ని దేశాలపై కరోనా ఎఫెక్ట్ భారీగానే పడింది.పర్యాటకులపై ఆదాయం ఆర్జించే పలు దేశాలు కరోనా అనంతరం కాలంలో దివాళా తీశాయి. మన పొరుగుదేశం శ్రీలంక ఆర్థిక వ్యవస్థ కుప్పకూలడం మన కళ్లారా చూశాం. ఆ దేశంలో పెట్రోల్.. డీజీల్.. గ్యాస్.. నిత్యావసర ధరలు వేల రూపాయాలకు చేరుకోవడంతో ప్రజలు అంతంత పెట్టి కొనుగోలు చేయలేని పరిస్థితి నెలకొంది.ఈ క్రమంలోనే ప్రపంచ బ్యాంక్ శ్రీలంకకు పెద్ద మొత్తంలో సాయం చేయడంతో అక్కడి పరిస్థితులు ఇప్పుడిప్పుడే దారికొస్తున్నాయి. కాగా శ్రీలంక బాటలోనే పాకిస్తాన్ సైతం నడుస్తుండటం ఆందోళనను రేకెత్తిస్తోంది. ప్రస్తుతం దయాది పాకిస్తాన్ లో నగదు కొరత తీవ్రంగా ఉంది. దీనికితోడు విదేశీ నిల్వలు తగ్గడంతో దేశం తీవ్ర ఆర్థిక సంక్షోభం ఎదుర్కొనుందని సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ పాకిస్థాన్ గగ్గోలు పెడుతోంది.పాకిస్తాన్లో భారీగా పెరుగుతున్న ధరలను కట్టడి చేయకుండా.. వృద్ధి లక్ష్యాలపై దృష్టి పెట్టడాన్ని సెంట్రల్ బ్యాంక్ తప్పుబట్టింది. షెహబాజ్ షరీఫ్ ప్రభుత్వం తీసుకున్న తప్పుడు నిర్ణయాలతో ఇందుకు కారణమవుతున్నాయని తీవ్రంగా విమర్శించింది. పెరుగుతున్న ధరలు.. ఆర్థిక స్థిరత్వాన్ని పణంగా పెట్టి వృద్ధికి ప్రాధాన్యతనిచ్చే దేశాలు వాటిని నిలబెట్టుకోలేక పోయిన అనుభవం అంతర్జాతీయంగా పదేపదే నిరూపించబడిందని పాకిస్తాన్ సెంట్రల్ బ్యాంక్ ఇటీవల ఉటంకించింది.పాకిస్తాన్లో తీవ్ర నగదు కొరతను ఎదుర్కొంటున్న నేపథ్యంలోనే 2023 ఆర్థిక సంవత్సరానికి వృద్ధిపై సెంట్రల్ బ్యాంక్ దృష్టి పెట్టడం మానేసింది. అయినా ఆర్థిక.. ధరల స్థిరత్వాన్ని తీసుకురావడంలో ప్రభుత్వం విఫలమైంది. అందుకే ఈజ23లో పాకిస్థాన్ ఆర్థిక అంచనాల కంటే 3 నుంచి 4శాతం కన్నా తక్కువ వృద్ధి రేటు ఉంటుందని ఎస్బీపీ అంచనాలను డాన్ వార్తా పత్రికలో ఒక నివేదించింది.

అలాగే వృద్ధిలో తీవ్ర క్షీణత కారణంగా వ్యాపార.. పారిశ్రామిక రంగాల్లో ఉద్యోగుల భారీ తొలగింపులకు దారితీసింది. దీంతో బిజినెస్ సైకిల్ స్తంభించిపోయింది. ధరలు పెరుగుతున్న వాటిని ప్రభుత్వం కంట్రోల్ చేయకపోవడంతో ద్రవ్యోల్బణం 25శాతానికి చేరుకుంది. ఇది గత ఐదునెలల ఆర్థిక పరిస్థితి దిగజారుడుకు అద్దం పడుతోంది.ప్రస్తుతం పాకిస్థాన్లో విదేశీ మారకద్రవ్య నిల్వలు ఎనిమిదేళ్ల కనిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. డిసెంబర్ 16 నాటికి 6.1 బిలియన్ డాలర్లకు దిగజారినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉన్న విదేశీ నిల్వలు ఒక నెల దిగుమతుల చెల్లింపులకు మాత్రమే సరిపోతుంది. దీంతో ప్రభుత్వం నెల రోజుల్లో పెరుగుతున్న ద్రవ్యోల్బణాన్ని కట్టడి చేయకుంటే పాకిస్థాన్ సైతం శ్రీలంక మాదిరిగా పతనమవడం ఖాయమని ఆర్థిక నిపుణులు హెచ్చరిస్తున్నారు.

పదేళ్లు అయినోళ్లంతా ఆధార్‌ను అప్డేట్ చేసుకోవాలి

న్యూ డిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);ప్రతి ఒక్క చోట ఆధార్ అవసరమే. అదే లేకుంటే పడే ఇబ్బంది అంతా ఇంతా కాదు. మరి.. అలాంటి ఆధార్ ను తీసుకొని పదేళ్లు అయితే.. దాన్ని వెంటనే అప్డేట్ చేసుకోవాల్సిన టైం వచ్చేసింది. ఆధార్ కార్డు జారీ అయ్యాక.. పదేళ్ల కాలంలోఅప్డేట్ కాని వారంతా తమ ఆధార్ కార్డుల్ని అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది.చిన్న పిల్లలు మొదలు పెద్ద వయస్కుల వారి వరకు ప్రతి ఒక్కరు తమ ఆధార్ ను అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. రోజువారీ జీవితంలో ఎన్నో సందర్భాల్లో ఆధార్ ధ్రువీకరణ పత్రాన్ని ఇవ్వాల్సిన పరిస్థితి. అంతటి కీలకమైన ఆధార్ ను పదేళ్లకు ఒకసారి అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ఉంది. తాజాగా భారత విశిష్ట ప్రాధికార సంస్థ ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలని కోరింది.ఇందులో భాగంగా ఆధార్ లో మన డాక్యుమెంట్లను అప్డేట్ చేసుకోవటానికి వీలుగా ఆధార్ ధ్రువీకరణ పత్రాలకు సంబంధించిన అప్డేట్ డాక్యుమెంట్ అనే ఫీచర్ ను తాజాగా జత చేసింది. మై ఆధార్ పోర్టల్ ద్వారా ఆన్ లైన్ లో యూజర్లు తమ వ్యక్తిగత వివరాలకు సంబంధించిన పత్రాల్ని అప్డేట్ చేసుకోవచ్చని.. తమ వద్ద ఉన్న ఆధార్ కేంద్రాల ద్వారా అప్డేట్ చేసుకోవచ్చిన పేర్కొన్నారు.దేశంలో అమలవుతున్న 1100లకు పైగా ప్రభుత్వ పథకాలకు ఆధార్ తప్పనిసరి అన్నది మర్చిపోకూడదు. దీని ద్వారానే లబ్ధిదారుల్ని ఎంపిక చేస్తున్నారు. ప్రభుత్వ గణాంకాల ప్రకారం చూసినప్పుడు దేశంలో ఇప్పటివరకు 134 కోట్ల ఆధార్ నెంబర్లు జారీ అయ్యాయి.ప్రస్తుతం తాము నివసిస్తున్న చిరునామాకు అనుగుణంగా ఆధార్ ను అప్డేట్ చేసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరికి ఉంది. ఇందుకోసం గత నెలలో ఆధార్ నిబంధనల్ని మార్చి.. పదేళ్లకు ఒకసారి ఆధార్ ను అప్డేట్ చేసుకోవాలన్న సూచన చేశారు. మరెందుకు ఆలస్యం.. మీ ఆధార్ ను అప్డేట్ చేసుకోండి.

జమ్ముకశ్మీర్‌లో సెర్చింగ్ ఆపరేషన్‌లో భారీగా మారణాయుధాలు లభ్యం

బారాముల్లా డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: జమ్ముకశ్మీర్‌లో ఇవాళ పోలీసులు, ఆర్మీ సంయుక్తంగా చేపట్టిన సెర్చింగ్ ఆపరేషన్‌లో భారీగా మారణాయుధాలు, మందుగుండు సామాగ్రి లభ్యమైంది. ఉత్తర కశ్మీర్‌లోని యూరి సెక్టార్ బారాముల్లా జిల్లా హల్లంగా ఏరియాలో స్థానిక పోలీసులు, ఆర్మీ సిబ్బంది సంయుక్తంగా ఉగ్రవాదుల కోసం కూంబింగ్ నిర్వహిస్తుండగా ఆ యుద్ధసామాగ్రి దొరికింది.కూంబింగ్ సందర్భంగా హల్లాంగా ఏరియాలో పెద్ద ఎత్తున యుద్ధ సామాగ్రి లభించిందని రాష్ట్రీయ రైఫిల్స్ దళానికి చెందిన కల్నల్ మనీష్ పుంజ్ చెప్పారు. అందులో 24 మాగజీన్లతో ఎనిమిది ంఖూ 74 రైఫిల్స్ , 560 లైవ్ రైఫిల్ రౌండ్స్, 24 మాగజీన్‌లతో 12 చైనీస్ పిస్తోల్‌లు, 224 లైవ్ పిస్తోల్ రౌండ్స్, 14 పాకిస్థాన్, చైనా గ్రనేడ్స్, పాకిస్థాన్ జెండాతో కూడాని 81 బెలూన్‌లు ఉన్నాయని తెలిపారు.

చరిత్రలో నేటినిజం



కం॥ కొలించిన శచనలలో
రాలించిన సున్నపోశ శత్నమ్ములలో
పావనమగు సాశస్పష
దేవత గా గొలుతు మాలతీచందూరున !

(డిసెంబర్ 26 మాలతీచందూర్ జయంతి..) -రాధశ్రీ సెల్:9494481210

నేడు శీతాకాల విడిది కోసం నగరానికి వస్తున్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

-బొల్లారంలోని రాష్ట్రపతి నిలయంలో 30వ తేదీ వరకు రాష్ట్రపతి బస
-భద్రతా చర్యల్లో భాగంగా ప్రత్యేక ఎన్‌క్లోజర్లను ఏర్పాటు

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: రాష్ట్రపతి ద్రౌపది ముర్ము శీతాకాల విడిది కోసం ఈ నెల 26న నగరానికి వస్తున్నారు. సికింద్రాబాద్ బొల్లారం లోని రాష్ట్రపతి నిలయం లో 30వ తేదీ వరకు రాష్ట్రపతి బస చేయనున్నారు. ఆమె విడిది కోసం రాష్ట్రపతి నిలయాన్ని శత్రుదుర్భేద్యంగా తీర్చిదిద్దారు. రాష్ట్రపతి నిలయంలో 6 భవనాలు, వెలపల ఉన్న 14 భవనాలను, చుట్టూ ఉన్న ప్రాంతాలను, ఉద్యానవనాలను అందంగా తీర్చిదిద్దారు. తాగునీటి సదుపాయాన్ని మెరుగుపర్చారు. అంతర్గత రోడ్ల నిర్మాణాన్ని పూర్తి చేశారు. విష సర్పాలు, కీటకాలు ప్రవేశించకుండా ప్రత్యేక సిబ్బందిని నియమించారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక బృందం ఇప్పటికే రాష్ట్రపతి నిలయం పరిసరాలను తమ అధీనంలోకి తీసుకుంది.భద్రతా చర్యల్లో భాగంగా ప్రత్యేక ఎన్‌క్లోజర్లను ఏర్పాటు చేశారు. బొల్లారం-సికింద్రాబాద్ మధ్య ప్రత్యేక బందోబస్తును ఏర్పాటు చేశారు. రాష్ట్రపతి నిలయం పరిసర ప్రాంతాల్లో నిషేధాజ్ఞలు జారీ చేశారు. పాస్‌లు ఉన్న వారిని మాత్రమే లోనికి అనుమతించనున్నారు. అలాగే, రాష్ట్రపతి విడిది చేయనున్న నేపథ్యంలో హకీంపేట్ ఎయిర్‌ఫోర్స్ స్టేషన్-సికింద్రాబాద్-రాష్ట్రపతి నిలయం- రాజ్‌భవన్ మార్గాల్లో శనివారం సుమారు 40 కార్లు ఉన్న కాన్వాయ్‌తో రూట్ కాన్వాయ్ రిహార్సల్స్ నిర్వహించారు పోలీసు ఉన్నతాధికారులు రిహార్సల్స్‌ను పరిశీలించారు. హకీంపేట్ నుంచి రాష్ట్రపతి నిలయం - సికింద్రాబాద్ వరకు అడుగడుగునా పేలుడు పదార్థాల నిపుణులు పోలీసు జాగిలాలతో క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రాష్ట్రపతి రాక సందర్భంగా హకీంపేట విమానాశ్రయాన్ని అధికారులతో కలిసి మేడ్చల్-మల్కాజిగిరి ఇన్‌చార్జి కలెక్టర్ హరీశ్ పరిశీలించారు.

దివ్యాంగులను ఆదుకుంటున్న ఘనత సీఎం కేసీఆర్‌దే : మంత్రి శ్రీనివాస్ గౌడ్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 25: తెలంగాణలో దివ్యాంగులను అన్ని విధాలా ఆదుకుంటుందని ముఖ్యమంత్రి కేసీఆర్ అని రాష్ట్ర క్రీడలు, సాంస్కృతిక , ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. మహబూబ్ నగర్ మెట్టుగడ్డలో ఉన్న ప్రభుత్వ దివ్యాంగుల బాలుర వసతి గృహం పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనానికి మంత్రి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ఏర్పడక ముందు దివ్యాంగులకు ఆనాటి ప్రభుత్వాలు కేవలం రూ. 200 మాత్రమే అందజేసేవారని పేర్కొన్నారు.

కేసీఆర్ నేతృత్వంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించిన తరువాత దివ్యాంగులకు రూ. 3,016 లు అందిస్తున్నారని తెలిపారు. దివ్యాంగుల సంక్షేమానికి అనేక సంక్షేమ పథకాలు చేపడుతున్నారని ఆయన వివరించారు. దివ్యాంగుల క్రీడలకు సైతం ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. వచ్చే ఏడాది నాటికి దివ్యాంగుల హోమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు, ముడా చైర్మన్ గంజి వెంకన్న, అధికారులు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

త్వరలో తెలంగాణ కేబినెట్ విస్తరణ!

హైదరాబాద్, డిసెంబర్ 25:తెలంగాణ కేబినెట్ విస్తరణకు ముఖ్యమంత్రి కెసిఆర్ యోచిస్తున్నట్లు తెలుస్తుంది. వచ్చిందా..? ఎన్నికలు మరో ఏడాది కూడా లేని వేళ.. సీఎం కేసీఆర్ కీలక నిర్ణయం తీసుకోనున్నట్లు సమాచారం. ప్రస్తుతం మంత్రివర్గం లోని ముగ్గురు మంత్రులను తప్పించి వారి స్థానంలో బీసీల నుంచి ఒకరిని ఎస్సీల నుంచి ఇద్దరిని తీసుకోనున్నట్లు తెలుస్తుంది. సంక్రాంతి తర్వాత సీఎం కేసీఆర్ కేబినెట్ లో మార్పులు చేయనున్నట్లు సమాచారం. అయితే ఈ మార్పులు స్వల్పంగానే ఉంటాయని తెలుస్తోంది. దీనికి సంక్రాంతి తర్వాత లేదా ఫిబ్రవరి తొలి వారంలో ముహూర్తం నిర్ణయించినట్లుగా స్పష్టమవుతోంది.

ఏడాదిన్నర నుంచి ఈటల పోస్టు ఖాళీ

వరుసగా రెండోసారి తెలంగాణలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన సమయంలో తొలుత సీనియర్ నేతలు ఈటల రాజేందర్ హరీశ్ రావు కేటీఆర్ లకు చోటు దక్కలేదు. అనంతరం వీరికి స్థానం కల్పించారు. వీరిలో ఈటలపై ఆరోపణలు మోపి గతేడాది మేలో పదవి నుంచి తొలగించారు. అప్పటినుంచి ఆయన చూస్తున్న ఆరోగ్య శాఖ బాధ్యతలను హరీశ్ కు అప్పగించారు. మరెవరినీ ఈటల స్థానంలో మంత్రివర్గంలోకి తీసుకోలేదు.

కొనుగోలులోని నలుగురిలో ఒకరికి చోటు

ఇటీవల మునుగోడు ఎన్నికకు ముందు వెలుగులోకి వచ్చిన ఎమ్మెల్యేల కొనుగోలు ఉదంతంలో ఉన్న నలుగురు శాసన సభ్యుల్లో ఒకరికి మంత్రి పదవి దక్కనున్నట్లు తెలుస్తోంది. ఇక సీనియర్ నేతలు కడియం శ్రీహరి మాజీ స్పీకర్ మధుసూదనాచారి ప్రభుత్వ విప్ బాల్క సుమన్ బండా ప్రకాష్ లలో ఇద్దరు లేదా ముగ్గురికి మంత్రి యోగం దక్కొచ్చని సమాచారం.

ఆ వివాదాస్పద మంత్రిపై వేటు

గ్రేటర్ హైదరాబాద్ కు చెందిన ఓ మంత్రిని తప్పించి మరో ఎమ్మెల్యేకు మంత్రి పదవి ఇచ్చే యోచన చేస్తున్నట్లు కూడా చెప్పుకొంటున్నారు. ఈ లెక్కన చూస్తే తెలిసీ తెలియని వ్యాఖ్యలు జిల్లా ఎమ్మెల్యేల నుంచి వ్యతిరేకత ఇటీవల ఐటీ దాడులను ఎదుర్కొన్నమంత్రి మల్లారెడ్డిపై వేటు పడుతుందని అర్థమవుతోంది. కార్మిక మంత్రి మల్లారెడ్డి పనితీరుపై సీఎం అయిష్టతతో ఉన్నారని అంటున్నారు.

ఆ కీలక పథకం మంత్రిపైనా..?

రాష్ట్ర ప్రభుత్వం ఓ సంక్షేమ పథకాన్ని అత్యంత కీలకంగా భావిస్తోంది. కానీ ఆ శాఖ చూసే మంత్రి సంబంధిత పథకం అమలులో చూపుతున్న పనితీరు సీఎంకు నచ్చడం లేదని సమాచారం. కాగా సచివాలయం సంక్రాతికి ప్రారంభించి.. ఆపై అసెంబ్లీ సమావేశాలు కూడా నిర్వహించి జనవరి మూడో వారం లేదా ఫిబ్రవరిలో కేబినెట్ లో మార్పులు చేయనున్నట్లు తెలుస్తోంది.

పేదలే బీఆర్ఎస్‌కు ఆత్మబంధువులు : మంత్రి హరీశ్‌రావు

సిద్ధిపేట, డిసెంబర్ 25: పేదలకు సహాయం చేయడమే పరమావధిగా బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందని, పేదల తమకు ఆత్మబంధువలని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. క్రిస్మస్ పండుగ సందర్భంగా సిద్ధిపేట సిల్లా కేంద్రంలోని సీఎస్ఐ చర్చిలో ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి ఫాస్టర్లకు, క్రైస్తవులకు తినిపించారు.

మంత్రి మాట్లాడుతూ దేశంలోని ఏ రాష్ట్రంలో జరగని విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రంలో అధికారికంగా క్రిస్మస్ పండుగను జరిపిస్తున్నారని పేర్కొన్నారు. దేశంలో క్రిస్మస్ పండుగ సందర్భంగా రెండు రోజులు సెలవు ప్రకటించిన ప్రభుత్వం తెలంగాణ బీఆర్ఎస్‌దేనని వెల్లడించారు. భారత దేశం భిన్నత్వంలో ఏకత్వమని, అన్నీ కులాలు, మతాలు కలిసి ఉన్న దేశమని తెలిపారు.

సిద్ధిపేట సీఎస్ఐ చర్చి 150 సంవత్సరాలు పూర్తి చేసుకుని ఉత్సవాలను జరుపుతున్న సందర్భంగా సంపూర్ణ సహకారం అందిస్తానని తెలిపారు. నియోజక వర్గాన్ని అన్నీ రంగాలలో అభివృద్ధి చేస్తున్నామని మంత్రి వివరించారు.

ప్రముఖ నటుడు చలపతిరావు కన్నుమూత

హైదరాబాద్, డిసెంబర్ 25:టాలీవుడ్‌లో మరో విషాదం చోటుచేసుకున్నది. తెలుగు చిత్రసీమ తొలితరం నటులు ఒక్కొక్కరిగా దూరమవుతున్నారు. రెండు రోజుల క్రితం నవరస నట సార్వభౌముడు కైకాల సత్యనారాయణ అనంతలోకాలకు చేరుకోగా.. నేడు సీనియర్ యాక్టర్ చలపతిరావు (78) కన్నుమూశారు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన.. ఆదివారం తెల్లవారుజామున గుండెపోటు రావడంతో హైదరాబాద్‌లోని తన నివాసంలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు కుమారుడు రవిబాబు, కుమార్తెలు మాలినిదేవి, శ్రీదేవి ఉన్నారు.

చలపతిరావు.. 1944, మే 8న కృష్ణా జిల్లా బల్లిపర్రులో జన్మించారు. 1966లో సూపర్‌స్టార్ కృష్ణ నటించిన 'గూఢచారి 116' సినిమాతో సినీరంగ ప్రవేశం చేశారు. సహాయ నటుడిగా, విలన్‌గా, కమెడియన్‌గా 12 వందలకు పైగా సినిమాల్లో నటించారు. మహానటుడు ఎన్టీఆర్ దగ్గర నుంచి జూనియర్ ఎన్టీఆర్ వరకు మూడు తరాల హీరోలతో కలిసి వెండితెరపై ఒక వెలుగువెలిగారు.

నిర్మాతగాను ఆయన గుర్తింపు పొందారు. తన నిర్మాణ సారథ్యంలో కలియుగ కృష్ణుడు, కడప రెడ్డమ్మ, జగన్నాటకం, పెళ్లంటే నూరేళ్ల పంట వంటి సినిమాలను తెరకెక్కించారు. పలు టీవీ సీరియల్స్‌లోనూ ఆయన నటించారు. ఆయన కుమారుడు రవిబాబు విలక్షణమైన నటుడిగా, దర్శకునిగా గుర్తింపు పొందారు. సినీ పరిశ్రమలో ఆయనను అంతా బాబాయ్ అని ఆప్యాయంగా పిలుచుకుంటారు.

చలపతిరావు హఠాన్మరణం బాధాకరం : మంత్రి తలసాని

హైదరాబాద్, డిసెంబర్ 25: తన నటనతో ప్రేక్షకుల అభిమానాన్ని పొందిన గొప్ప నటుడు చలపతిరావు అని, అలాంటి వ్యక్తి మృతి చాలా బాధాకరమని సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. సీనియర్ తెలుగు సినీ నటుడు చలపతిరావు హఠాన్మరణం వార్తను తెలుసుకున్న మంత్రి తలసాని ఆదివారం జూబ్లీహిల్స్‌లోని ఆయన నివాసానికి వెళ్లి పార్థివదేహం వద్ద నివాళుర్పించారు.

కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సంతాపం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్టీఆర్, చిరంజీవి, బాలకృష్ణ, జూనియర్ ఎన్టీఆర్ ఇలా మూడు తరాలకు చెందిన నటులతో సుమారు 1250కిపైగా చిత్రాల్లో నటించిన గొప్ప నటుడు చలపతిరావు అన్నారు. పరిశ్రమలోని అందరితో ఎంతో కలివిడిగా ఉండే వ్యక్తి మన మధ్యలో లేడనే వార్త ఎంతో కలచి వేస్తుందని పేర్కొన్నారు.

ఒక సీనియర్ నటుడు కైకాల సత్యనారాయణ మరణించి రెండు రోజులు గడవకుండానే మరో నటుడు చలపతిరావు మరణం చిత్ర పరిశ్రమకు తీరని లోటన్నారు. చలపతిరావు కుటుంబానికి మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని కోరుకుంటున్నట్లు చెప్పారు. మంత్రితో పాటు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ చలపతిరావు పార్థివ దేహం వద్ద నివాళులర్పించారు.

డబిల్ పూర్ ఇస్కాన్ టెంపుల్‌ను దర్శించుకున్న.. గవర్నర్ తమిళ్ సై

మేడ్చల్ , డిసెంబర్ 25: డబిల్ పూర్ గ్రామ సమీపం లోని ఇస్కాన్ టెంపుల్ ను తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డాక్టర్ తమిళ్ సై దర్శించుకున్నారు. ఆదివారం ఇస్కాన్ టెంపుల్ లో నిర్వహిస్తున్న శ్రీ మహా సుదర్శన హోమం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గవర్నర్ డాక్టర్ తమిళ్ సైని ఆలయ నిర్వహకులు ఆహ్వానించారు.అనంతరం ఆలయంలో గవర్నర్ కు ఆలయ నిర్వాహకులు ప్రత్యేక స్వాగతం పలుకుతూ శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్ ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజమల్లారెడ్డి.జెడ్పిటిసి అమ్మగారి శైలజ విజయేందర్ రెడ్డి.గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి.మాజీ జెడ్పిటిసి శైలజ హరినాథ్ ఆలయ నిర్వాహకులు పాల్గొన్నారు.

జాతి వివక్ష పోరాట యోధుడు డెస్మండ్ టుటు

(26 డిసెంబర్ నోబెల్ శాంతి పురస్కార గ్రహీత ఆర్చిబిషప్ 'డెస్మండ్ టుటు' ప్రథమ వర్ధంతి సందర్భంగా)

07 అక్టోబర్ 1931న క్లెర్క్‌డోర్ప్, దక్షిణ ఆఫ్రికాలోని నిరుపేద కుటుంబంలో 'డెస్మండ్ పిలో టుటు' జన్మించారు. జొహెనెస్‌బర్గ్ బంటు పాఠశాల, ప్రీటన్ బంటూ కళాశాలల్లో చదివి 1954లో దక్షిణ ఆఫ్రికా యూనివర్సిటీలో డిగ్రీ పొందారు. ఉపాధ్యాయుడిగా శిక్షణ పొందిన టుటు 1951-55 మధ్య కాలేజీలో బోధన వృత్తిని కూడా చేపట్టారు. 1062లో ఇంగ్లాండ్‌లోని లండన్ కింగ్స్ కాలేజీలో థియాలజీ విద్యను అభ్యసించారు. 1966లో దక్షిణ ఆఫ్రికాకు చేరిన టుటు 'ఫెడరల్ థియోలాజికల్ సెమినరీ'తో పాటు వివిధ విశ్వవిద్యాలయాల్లో బోధన చేశారు. 1972లో లండన్ 'థియోలాజికల్ ఎడ్యుకేషన్ ఫండ్' డైరెక్టర్‌గా, 1975లో ప్రథమ 'సెయింట్ మేరీ కాథెడ్రల్' డీన్‌గా, 'లెసోతో బిషప్'గా సేవలు అందించారు. 1978-85 మధ్య దక్షిణ ఆఫ్రికా చర్చిల కౌన్సిల్‌కు జనరల్ సెక్రటరీగా పని చేస్తూ జాతి వర్ణ వర్గ వివక్ష వ్యతిరేకంగా శ్వేత జాతి మైనారిటీ విరోధ శాంతియుత ఉద్యమాలతో నిరసన గళాన్ని పెంచుతూ తీవ్ర పోరాటం చేశారు. 1985లో బిషప్ ఆఫ్ జొహనెస్‌బర్గ్‌గా, 1986లో కేప్ టౌన్ ఆర్చ్‌బిషప్‌గా ఉన్నత బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహిస్తూ, తొలిసారిగా మహిళా ప్రీస్ట్‌లను నియమించి ప్రేరణగా నిలిచారు. 1986లో 'ఆల్ ఆఫ్రికా కాన్ఫరెన్స్ ఆఫ్ చర్చెస్' అధ్యక్షుడిగా, 1990 తరువాత నెల్సన్ మండేలాతో చేయి కలిపి జాతి వివక్ష ఉద్యమాలను నడిపారు. 1994లో ఏర్పడిన మండేలా సంకీర్ణ ప్రభుత్వంలో 'ట్రుత్ అండ్ రికన్సిలియేషన్ కమీషన్' చైర్మన్‌గా మానవ హక్కుల ఉల్లంఘనల పట్ల న్యాయం అందించారు. డెస్మండ్ టుటు సేవలు 'గే రైట్స్', ఇజ్రాయిలీ-పాలస్టీనియన్ సంక్షోభం, ఇరాక్ వార్‌ను వ్యతిరేకించడం లాంటి అంతర్జాతీయ సమాజాభివృద్ధికి కూడా కృషి చేశారు. దాదాపు ఆరు దశాబ్ద కాలం ప్రజా జీవనం అనంతరం 2010లో ప్రజా పోరాటం నుంచి విరమించుకొని విరామం తీసుకున్నారు.

డెస్మండ్ టుటు నమ్మిన విలువలు:

ప్రజలందరికీ సమాన మానవ హక్కులు ఉండాలనే లక్ష్యంతో పోరాడుతూ జీవితాన్ని ధార పోశారు. దక్షిణాఫ్రికా పాస్‌పోర్ట్ నియమాలు రద్దు చేయాలని ఉద్యమించారు. అందరికీ ఒకే రకమైన విద్య పొందే హక్కు ఉంటుందని నమ్మి ప్రచారం చేశారు. దక్షిణాఫ్రికా అభాగ్యులను శ్వేత జాతి సమాజానికి అమానవీయ వ్యక్తిగత సేవలకు వినియోగించడాన్ని గట్టిగా వ్యతిరేకించారు. డెస్మండ్ టుటు అవిశ్రాంత పోరాటం ఫలితంగా నేడు 80 శాతం ఆఫ్రికన్‌లు పలు ఉన్నత స్థానాల్లో ఉండడం విశేషం.

డెస్మండ్ టుటు పురస్కారాలు:

అసాధారణ జీవనశైలితో టుటు సాధించిన విజయాలను గుర్తించిన అంతర్జాతీయ సమాజం పలు అత్యుత్తమ పురస్కారాలను ప్రదానం చేసింది. తన జీవితకాలంలో 100 వరకు గౌరవ పట్టాలు/డాక్టరేట్లు, నోబెల్ శాంతి బహుమతి-1984, గాంధీ పీస్ ప్రైజ్, హుమానిటేరియన్ ఆల్బర్ట్ స్వైజర్ ప్రైజ్, పీసెమ్ ఇన్ టెర్రిస్ ఆవార్డు-1987, అమెరికన్ గోల్డ్ ప్లేట్ ఆవార్డు-2003, టెంప్లెటాన్ ప్రైజ్-2013, ఆర్డర్ ఆఫ్ ది కంపేనియన్స్ ఆఫ్ హానర్-2015, వెనెరబుల్ ఆర్డర్ ఆఫ్ హానర్-2017, ఇల్లీనాయిస్‌లో 13 మే రోజున 'డెస్మండ్ టుటు డే' నిర్వహించడం లాంటి అనేక పురస్కారాలను పొందారు.

డెస్మండ్ టుటు రచనలు:

డెస్మండ్ టుటు రచనల్లో ప్రధానమైనవిగా ఏడు సెర్మన్స్ కలెక్షన్స్ ఉన్నాయి. టుటు ఇతర రచనల్లో వర్డ్స్ ఆఫ్ డెస్మండ్ టుటు, వర్షిప్పింగ్ చర్చ్ ఇన్ ఆఫ్రికా, క్రైయింగ్ ఇన్ ది వైల్డర్‌నెస్, హోప్ అండ్ సఫరింగ్, రేయిన్‌బో పీపుల్ ఆఫ్ గాడ్, గాడ్ హైజ్ ఏ డ్రీమ్, బుక్ ఆఫ్ ఫర్గివింగ్, ఎసెన్సియల్స్ ఆఫ్ టుటు, బుక్ ఆఫ్ జోయ్, ఆఫ్రికన్ ప్లేయర్‌బుక్, డెస్మండ్ అండ్ ది మీన్ వర్డ్, నో ఫ్యూచర్ విత్‌అవుట్ ఫర్గివ్‌నెస్ లాంటి అమూల్యమైన సాహిత్య రచనలు ఉన్నాయి.

బహుముఖీన ప్రతిభావంతుడు:

90వ ఏట 26 డిసెంబర్ 2021 రోజున డెస్మండ్ టుటు కాన్సర్ వ్యాధితో పోరాటంలో ఓడిపోయి తుది శ్వాస విడిచి విశ్వ మానవాళిని దుఃఖసాగరంలో ముంచారు. డెస్మండ్ టుటు జీవితకాలంలో ఆర్చిబిషప్‌గా, థియోలాజియన్‌గా, సంఘ సేవకుడిగా, పౌర హక్కుల పరిరక్షకుడిగా, ఉత్తమ ఉపాధ్యాయుడిగా, రచయితగా బహుముఖ ప్రజ్ఞను పరిచయం చేశారు. జాతి వివక్ష అణిచివేతలు, హింసలు, అన్యాయాలు, అసమానతలకు బద్ధ విరోధిలా జీవితాంతం శ్రమించిన టుటు జీవితం నేటి యువతకు, నలుపు తెలుపు పౌరసమాజానికి ఆదర్శప్రాయం,అభినందనీయమ, అనుసరణీయం. పేదరిక కుటుంబంలో జన్మించిన టుటు జీవితంలో అసాధారణ అంకితభావం, కఠోర శ్రమ, పట్టుదలతో ఎదిగి, మానవ హక్కుల పక్షపాతి, అత్యుత్తమ మేధావి, అసమాన్య దేశభక్తుడిగా ప్రపంచానికి అనితరసాధ్య సేవలందించిన అజాతశత్రువు డెస్మండ్ టుటు జీవనగమనం మనకు దారి దీపం కావాలని, వారి ఆశయాలు మనకు మార్గనిర్దేశనం చేయాలని ఆశిద్దాం.

- డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

సమాచార సాంకేతికత నిబంధనల్లో సవరణ లక్ష్యం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:డిజిటల్ నాగరికులు లేదా పౌరులకు పారదర్శక, సురక్షిత, విశ్వసనీయ, జవాబుదారీ ఇంటర్నెట్ అందుబాటులో ఉండేలా చూడడం భారత ప్రభుత్వ లక్ష్యం.

ఇంటర్నెట్ విస్తరణ, ఎక్కువ మంది భారతీయులు ఆన్‌లైన్ వినియోగంలోకి మారడంతో హాని కలిగించే, తప్పుడు సమాచారం, ఆన్‌లైన్ నేరాలకు గురయ్యే అవకాశం కూడా పెరిగింది. భారతదేశంలో డిజిటల్ పర్యావరణ వ్యవస్థతో పాటు, అనుసంధానం అవుతున్న ఇంటర్నెట్ వినియోగదారుల సంఖ్య పెరుగుతోంది. ఈ నేపథ్యంలో, డిజిటల్ రూపంలో ఎదుర్కొంటున్న సవాళ్లు, సమస్యలు, సాంకేతిక వేదికలకు సంబంధించిన గత నిబంధనల్లో కొన్ని బలహీనతలు, లోపాలు ఉన్నాయి. సమాచార సాంకేతికత చట్టం-2000 ద్వారా సమకూరిన అధికారాలతో, సమాచార సాంకేతికత (మాధ్యమాల మార్గదర్శకాలు ఉ డిజిటల్ మీడియా నైతిక నియమావళి) సవరణ నియమాలు-2022ను కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.

మాధ్యమాలు ఏ విధమైన సమాచారాన్ని చూపాలి, ప్రదర్శించాలి, అప్‌లోడ్ చేయాలి, ప్రచురించాలి, ప్రసారం చేయాలి, నిల్వ చేయాలి, పంచుకోవాలన్న నిర్దిష్ట అంశాలను ఈ నియమాలు సూచిస్తాయి. ప్రస్తుతానికి అమల్లో ఉన్న ఏదైనా చట్టాన్ని ఉల్లంఘించే సమాచారాన్ని మాధ్యమాలు తొలగించాల్సి ఉంటుంది. నాయస్థాన ఆదేశం ద్వారా లేదా ప్రభుత్వం లేదా అధీకృత సంస్థ శ్రీముఖం ద్వారా ఈ విషయాన్ని వాటికి తెలియజేయడం జరుగుతుంది. దీనికితోడు, వినియోగదారుల ఫిర్యాదులు చేసినప్పుడు మాధ్యమాల్లోని ఫిర్యాదుల పరిష్కార అధికారులు ఏమీ చేయకపోయినా, ఏదైనా నిర్ణయం తీసుకున్నా దాని మీద అప్పీల్ చేయడానికి వినియోగదారులను అనుమతించేందుకు గ్రీవెన్స్ అప్పిలేట్ కమిటీ(లు) ఏర్పాటుకు కూడా సవరించిన నియమాలు వీలు కల్పిస్తాయి. పేర్కొన్న నియమాలను విధిగా పాటించడంలో మాధ్యమాలు విఫలమైతే, ఐటీ చట్టంలోని సెక్షన్ 79 ప్రకారం మినహాయింపును అవి కోల్పోతాయి, పర్యవసాన చర్యలకు బాధ్యత వహిస్తాయి.

ప్రాథమిక హక్కులు సంపూర్ణ హక్కులు కావు, సహేతుక పరిమితులకు లోబడి ఉంటాయని భారత సర్వోన్నత న్యాయస్థానం స్వయంగా చెప్పినందున, నిరాధార విమర్శలు చేయడం తప్పు.

భారత పౌరులకు రాజ్యాంగబద్ధంగా సంక్రమించిన హక్కు అమలయ్యేలా చూడడం కేంద్ర ప్రభుత్వ నియమాల రూపకల్పన విధానం లక్ష్యం. ఆ లక్ష్యానికి అనుగుణంగా, రాజ్యాంగం ప్రకారం భారత పౌరులకు అందిన హక్కులను గౌరవించాలని సామాజిక మాధ్యమాలు సహా అన్ని మాధ్యమాలకు 'సవరించిన నియమావళి' స్పష్టం చేసింది.

డిజిటల్ ఇండియా కార్యక్రమం కింద సాధించిన విజయాలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:డిజిటల్ లభ్యత, ఫ్లిజిటల్ చేరిక, డిజిటల్ సాధికారత, డిజిటల్ అంతరాన్ని పూడ్చడం ద్వారా భారతదేశాన్ని డిజిటల్ సాధికారిత సమాజంగా ,విజ్ఞాన-ఆధారిత ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే దార్శనికతతో ప్రభుత్వం డిజిటల్ ఇండియా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ప్రతి పౌరుడికి ప్రధాన ప్రయోజనంగా డిజిటల్ మౌలిక సదుపాయాలు, డిమాండ్ ఆధారంగా పాలన, సేవలు, పౌరులకు డిజిటల్ సాధికారత అనే మూడు కీలక దార్శనిక అంశాలపై ఈ కార్యక్రమం శ్రీకేంద్రీకృతమై ఉంది, డిజిటల్ టెక్నాలజీ లతో ప్రతి పౌరుడి జీవితాన్ని మెరుగు పరచడం, భారతదేశ డిజిటల్ ఆర్థిక వ్యవస్థను విస్తరించడం, పెట్టుబడులు ,ఉపాధి అవకాశాలను సృష్టించడం ,భారత దేశంలో డిజిటల్ సాంకేతిక సామర్థ్యాలను సృష్టించడం మొత్తం లక్ష్యం.

డిజిటల్ ఇండియా ప్రభుత్వం, పౌరు మధ్య దూరాన్ని గణనీయంగా తగ్గించింది. గణనీయమైన సేవలను లబ్ధిదారులకు నేరుగా, పారదర్శకంగా, అవినీతి రహిత రీతిలో అందించడానికి ఇది సహాయపడింది. ఈ క్రమంలో భారత దేశం తన పౌరుల జీవితాల్లో మార్పు తేవడానికి సాంకేతిక విజ్ఞానాన్ని ఉపయోగించుకోవడంలో ప్రపంచం లోనే ప్రముఖ దేశంగా ఆవిర్భవించింది.

డిజిటల్ ఇండియా అనేది వివిధ కేంద్ర మంత్రిత్వ శాఖలు / విభాగాలు ,రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల (యుటీ) బహుళ ప్రాజెక్టులను కవర్ చేసే గొడుగు కార్యక్రమం. రాజస్థాన్ తో సహా దేశవ్యాప్తంగా ఈ కార్యక్రమం కింద చేపట్టిన కొన్ని కీలక కార్యక్రమాల స్థితి అనుబంధం-1లో ఉంది.

డిజిటల్ ఇండియా కార్యక్రమం కింద ప్రభుత్వం ఇండియా బిపిఓ ప్రమోషన్ స్కీం (ఐబిపిఎస్) ,నార్త్ ఈస్ట్ బిపిఓ ప్రమోషన్ స్కీం (ఎన్ఇబిపిఎస్) ను ప్రారంభించింది, చిన్న నగరాలు ,పట్టణాల్లో ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ,ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఎనేబుల్డ్ సర్వీసెస్ (ఐటిఇఎస్) పరిశ్రమను విస్తరించడానికి, బిజినెస్ ప్రాసెస్ అవుట్ సోర్సింగ్ (బిపిఓ), ఐటిఇఎస్ కార్యకలాపాల స్థాపనను ప్రోత్సహిం చడం ద్వారా పెట్టుబడి, నిర్వహణ వ్యయాల కింద సీటుకు లక్ష రూపాయల వరకు ఆర్థిక సహాయం అందించడం ద్వారా ఉపాధి అవకాశాలను సృష్టించడం , విస్తరించడం లక్ష్యంగా ప్రభుత్వం వీటిని ప్రారంభించింది.

ఐబిపిఎస్ ,ఎన్ఇబిపిఎస్ కింద, 246 బిపిఓ / ఐటిఇఎస్ యూనిట్లు 27 రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాలను కవర్ చేస్తూ కార్యకలాపాలను ప్రారంభించాయి. ఇవి 51,584 మందికి ప్రత్యక్ష ఉపాధిని అందిస్తున్నాయి. బీపీఓ/ఐటీఈఎస్ యూనిట్ల ఏర్పాటు, ప్రత్యక్ష ఉపాధి కల్పనకు సంబంధించిన వివరాలను అనుబంధం -2 లో పొందుపరిచారు.

దేశవ్యాప్తంగా డిజిటల్ ఇండియా కార్యక్రమం కింద ఎంఈఐటీవై చేపట్టిన కొన్ని కీలక కార్యక్రమాల ప్రస్తుత స్థితి ఈ క్రింది విధంగా ఉంది:

ఆధార్

ఆధార్ 12 అంకెల బయోమెట్రిక్, డెమోగ్రాఫిక్ ఆధారిత గుర్తింపును అందిస్తుంది, ఇది విశిష్టమైనది, జీవితకాలం, ఆన్ లైన్ ,ప్రామాణికమైనది.

ఆధార్ కు చట్టబద్ధత ఇవ్వడానికి 'ఆధార్ (ఆర్థిక ,ఇతర సబ్సిడీలు, ప్రయోజనాలు, సేవల లక్ష్య డెలివరీ) చట్టం, 2016' ను 2016 మార్చి 26 న నోటిఫై చేశారు. 135.5 కోట్లకు పైగా నివాసితులు నమోదు చేసుకున్నారు.

కామన్ సర్వీసెస్ సెంటర్లు - సిఎస్ సి లు గ్రామీణ ప్రాంతాల్లో గ్రామ స్థాయి ఎంటర్ప్రిన్యూర్స్ (విఎల్ఇ) ద్వారా డిజిటల్ మోడ్ లో ప్రభుత్వ ,వ్యాపార సేవలను అందిస్తున్నాయి. ఈ సి ఎస్ సి లు 400 కి పైగా డిజిటల్ సేవలను అందిస్తున్నాయి. ఇప్పటి వరకు దేశవ్యాప్తంగా 5.21 లక్షల సీఎస్సీలు (పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో సహా) పనిచేస్తున్నాయి, వీటిలో 4.14 లక్షల సిఎస్సిలు గ్రామ పంచాయతీ స్థాయిలో పనిచేస్తున్నాయి. రాజస్థాన్ రాష్ట్రంలో 23,035 సిఎస్సిలు పనిచేస్తున్నాయి, వీటిలో 18823 సిఎస్సిలు గ్రామ పంచాయతీ స్థాయిలో పనిచేస్తున్నాయి.

డిజిలాకర్

డిజిటల్ లాకర్ డిజిటల్ రిపోజిటరీలలో డాక్యుమెంట్లను అప్ లోడ్ చేయడానికి జారీదారులకు రిపోజిటరీలు, గేట్ వే లను సేకరించే పర్యావరణ వ్యవస్థను అందిస్తుంది. డిజిటల్ లాకర్ కు 13.7 కోట్లకు పైగా వినియోగదారులు ఉన్నారు. 2,311 జారీ సంస్థల నుండి డిజిలాకర్ ద్వారా 562 కోట్లకు పైగా పత్రాలు అందుబాటులో ఉన్నాయి.

యూనిఫైడ్ మొబైల్ అప్లికేషన్ ఫర్ న్యూ ఏజ్ గవర్నెన్స్ (ఉమాంగ్) ? మొబైల్ ద్వారా పౌరులకు ప్రభుత్వ సేవలను అందించడానికి. ఉమాంగ్ లో 1668 ఇ-సేవలు ,20,197 బిల్లు చెల్లింపు సేవలు అందుబాటులో ఉన్నాయి.

ఇ-సైన్:

ఇ-సైన్ సేవ పౌరులు చట్టబద్ధంగా ఆమోదయోగ్యమైన రూపంలో ఆన్ లైన్ లో ఫారాలు / పత్రాలపై తక్షణం సంతకం చేయడానికి వీలు కల్పిస్తుంది. యుఐడిఎఐ ఒటిపి ఆధారిత ప్రామాణీకరణ సేవలను ఉపయో గించి వివిధ అనువర్తనాల ద్వారా ఈ సేవలు ఉపయోగించబడుతున్నాయి.

అన్ని ఏజెన్సీలు జారీ చేసిన ఇ-సైన్ లు 31.08 కోట్లకు పైగా ఉండగా, సిడిఎసి జారీ చేసిన ఇ-సైన్ లు 7.01 కోట్లు.

మై గవ్ ఇది పౌరుల నిమగ్నతా వేదిక, ఇది భాగస్వామ్య పాలనను సులభతరం చేయడానికి అభివృద్ధి చేయబడింది.

ప్రస్తుతం, 2.76 కోట్లకు పైగా వినియోగదారులు మైగవ్ లో నమోదు చేసుకున్నారు, మైగవ్ ప్లాట్ ఫామ్ లో హోస్ట్ చేసిన వివిధ కార్యకలాపాలలో పాల్గొంటున్నారు.

మేరీ పేహ్ చాన్ - పౌరులకు ప్రభుత్వ పోర్టల్స్ ను సులభంగా యాక్సెస్ చేయడానికి / అందించడానికి మేరీ పెగ్ చాన్ అని పిలువబడే నేషనల్ సింగిల్ సైన్-ఆన్ (ఎన్ఎస్ఎస్ఓ) వేదికను జూలై 2022 లో ప్రారంభించారు. వివిధ మంత్రిత్వ శాఖలు/ రాష్ట్రాలకు చెందిన మొత్తం 4419 సేవలు ఎ న్ ఎ న్ ఎ న్ ఓ తో అనుసంధానించబడ్డాయి.

డిజిటల్ విలేజ్

ఎంఈఐటీవై అక్టోబర్, 2018 లో 'డిజిటల్ విలేజ్ పైలట్ ప్రాజెక్ట్' ను కూడా ప్రారంభించింది.ప్రతి రాష్ట్రం/కేంద్ర పాలిత ప్రాంతానికి కనీసం ఒక గ్రామ పంచాయితీ/ గ్రామం తో 700 గ్రామపంచాయతీలు/గ్రామాలు ఈ ప్రాజెక్టు పరిధిలోకి వస్తాయి.డిజిటల్ హెల్త్ సర్వీసెస్, ఎడ్యుకేషన్ సర్వీస్, ఫైనాన్షియల్ సర్వీసెస్, స్కిల్ డెవలప్ మెంట్, గవర్నమెంట్ టు సిటిజన్ సర్వీసెస్ (జీ2సీ), బిజినెస్ టు సిటిజన్ (బీ2సీ) సర్వీసులతో సహా సోలార్ ప్యానెల్ పవర్డ్ స్ట్రీట్ లైట్స్ వంటి డిజిటల్ సేవలను అందిస్తోంది.

ఇ-డిస్ట్రిక్ట్ ఎం ఎం పి జాతీయ రోల్ అవుట్: ఇ-డిస్ట్రిక్ట్ అనేది ఒక మిషన్ మోడ్ ప్రాజెక్ట్ (ఎం ఎం పి), ఇది జిల్లా లేదా ఉప-జిల్లా స్థాయిలో గుర్తించబడిన అధిక వాల్యూమ్ పౌర కేంద్రిత సేవలను ఎలక్ట్రానిక్ డెలివరీ చేయడానికి లక్ష్యంగా పెట్టుకుంది. ప్రస్తుతం దేశవ్యాప్తంగా 709 జిల్లాల్లో 4,671 ఇ-సేవలను ప్రారంభించారు.

ఓపెన్ గవర్నమెంట్ డేటా ప్లాట్ ఫామ్ - వ్యక్తిగతేతర డేటాపై డేటా షేరింగ్ ను సులభతరం చేయడానికి ,సృజనాత్మకతను ప్రోత్సహించడానికి, ఓపెన్ గవర్నమెంట్ డేటా ప్లాట్ ఫారమ్ అభివృద్ధి చేయబడింది. 12,940+ కేటలాగ్ లలో 5.93 లక్షలకు పైగా డేటాసెట్లు ప్రచురించబడ్డాయి. ఈ ప్లాట్ ఫామ్ 94.8 లక్షల డౌన్ లోడ్ లను సులభతరం చేసింది.

ఇ-హాస్పిటల్/ఆన్ లైన్ రిజిస్ట్రేషన్ సిస్టం (ఒ ఆర్ ఎస్): ఇ-హాస్పిటల్ అప్లికేషన్ అనేది ఆసుపత్రుల అంతర్గత వర్క్ ఫ్లోలు, ప్రక్రియల కోసం ఆసుపత్రి నిర్వహణ సమాచార వ్యవస్థ. ప్రస్తుతం, 753 ఆసుపత్రులు ఇ-హాస్పిటల్ ఆన్ బోర్డులో ఉన్నాయి. దేశవ్యాప్తంగా 557 ఆసుపత్రులు ఓఆర్ఎస్ ను స్వీకరించాయి, ఓఆర్ఎస్ నుండి 68 లక్షలకు పైగా అపాయింట్ మెంట్లు బుక్ చేయబడ్డాయి.కో-విన్ - కోవిడ్ -19 కోసం రిజిస్ట్రేషన్, అపాయింట్ మెంట్ షెడ్యూల్ ,టీకా సర్టిఫికేట్ల నిర్వహణ కోసం ఇది ఒక బహిరంగ వేదిక. ఇది 110 కోట్ల మందిని నమోదు చేసింది. 220 కోట్ల మోతాదుల టీకాల నిర్వహణను సులభతరం చేసింది.

జీవన్ ప్రమాన్

జీవన్ ప్రమాన్ అనేది పెన్షనర్ల కోసం లైఫ్ సర్టిఫికేట్ పొందే మొత్తం ప్రక్రియను డిజిటలైజ్ చేయడం.ఈ చొరవతో, పెన్షనర్ పంపిణీ ఏజెన్సీ లేదా సర్టిఫికేషన్ అథారిటీ ముందు వ్యక్తిగతంగా హాజరు కావాల్సిన అవసరం లేదు. 2014 నుండి 685.42 లక్షలకు పైగా డిజిటల్ లైఫ్ సర్టిఫికేట్ లు ప్రాసెస్ చేయబడ్డాయి.

ఎన్ సి ఒ జి- జి ఐ ఎస్ అప్లికేషన్లు: నేషనల్ సెంటర్ ఆఫ్ జియో-ఇన్ఫర్మేటిక్స్ (ఎన్ సిఓజి) ప్రాజెక్ట్, డిపార్ట్ మెంట్ ల కోసం భాగస్వామ్యం, సహకారం, లొకేషన్ ఆధారిత విశ్లేషణలు ,నిర్ణయం మద్దతు వ్యవస్థ కోసం అభివృద్ధి చేసిన జిఐఎస్ ప్లాట్ ఫామ్. ఇప్పటివరకు, వివిధ డొమైన్లలో 659 అనువర్తనాలు పనిచేస్తున్నాయి.

నేషనల్ నాలెడ్జ్ నెట్ వర్క్: ఉన్నత విద్య, పరిశోధన సంస్థను అనుసంధానించడానికి ఈ హైస్పీడ్ డేటా కమ్యూనికేషన్ నెట్ వర్క్ ఏర్పాటు అయింది. ఇప్పటివరకు, సంస్థలతో 1752 లింకులు ప్రారంభించబడ్డాయి . అమలు చేయబడ్డాయి. 522 ఎన్ కెఎన్ లింకులు ఎన్ఐసి జిల్లా కేంద్రాలకు భారతదేశం అంతటా అనుసంధానించబడ్డాయి.

ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ ప్రధానమంత్రిసాక్షరతా అభియాన్ (పిఎంజిడిఐ ఎస్ హెచ్ ఎ) :

గ్రామీణ భారతదేశంలో ఇంటికొకరు చొప్పున ఆరు కోట్ల మందికి డిజిటల్ అక్షరాస్యతను తీసుకురావడానికి " ప్రధాన మంత్రి గ్రామీణ డిజిటల్ ప్రధానమంత్రిసాక్షరతా అభియాన్ (పిఎంజిడిఐఎస్హెచ్ఎ) అనే కొత్త పథకానికి ప్రభుత్వం ఆమోదం తెలిపింది.ఇందులో 6.63 కోట్ల మంది నమోదిత అభ్యర్థులు ఉన్నారు. 5.69 కోట్ల మంది అభ్యర్థులు శిక్షణ పొందారు. 4.22 కోట్ల మంది సర్టిఫికేట్ పొందారు.

యునిఫైడ్ పేమెంట్ ఇంటర్ ఫేస్ (యుపిఐ): ప్రముఖ డిజిటల్ చెల్లింపు వేదిక. ఇది 376 బ్యాంకులను ఆన్ బోర్డ్ చేసింది .రూ .11.9 లక్షల కోట్ల విలువైన 730 కోట్ల లావాదేవీలను (పరిమాణం ప్రకారం) సులభతరం చేసింది.

ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్: నాస్కామ్ సహకారంతో ఫ్యూచర్ స్కిల్స్ ప్రైమ్ అనే కార్యక్రమాన్ని ఎం ఇ ఐ టి వై ప్రారంభించింది. ఆగ్మెంటెడ్/ వర్చువల్ రియాలిటీ, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, బిగ్ డేటా ఎనలిటిక్స్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, రోబోటిక్ ప్రాసెస్ ఆటోమేషన్, ఎడిటివ్ మ్యానుఫ్యాక్చరింగ్/ 3డి ప్రింటింగ్, క్లౌడ్ కంప్యూటింగ్, సోషల్ అండ్ మొబైల్, సైబర్ సెక్యూరిటీ ,బ్లాక్ చెయిన్ వంటి 10 కొత్త / అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీలలో ఐటి నిపుణులకు రీ స్కిల్లింగ్ / అప్ స్కిల్లింగ్ కల్పించడం ఈ కార్యక్రమం లక్ష్యం.

సైబర్ భద్రత: సమాచార గోప్యత , డేటా భద్రతకు అవసరమైన నిబంధనలను కలిగి ఉన్న ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ (ఐటి) చట్టం, 2000 నిర్వహించడం ద్వారా డేటా గోప్యత ,డేటా భద్రతకు సంబంధించిన సవాళ్లను పరిష్కరించడానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు తీసుకుంది.

జూన్ 29, 2021 న ఇంటర్నేషనల్ టెలీకమ్యూనికేషన్ యూనియన్ (ఐటియు) ప్రారంభించిన గ్లోబల్ సైబర్ సెక్యూరిటీ ఇండెక్స్ (జిసిఐ) 2020 లో భారతదేశం టాప్ 10 లో స్థానం సంపాదించింది, కీలకమైన సైబర్ భద్రతా పారామీటర్లలో ప్రపంచంలోన పదవ ఉత్తమ దేశంగా నిలిచింది సవరించిన ప్రత్యేక ప్రోత్సాహక ప్యాకేజీ (ఎం-సిఎస్): సుమారు రూ.85,632 కోట్ల పెట్టుబడితో 315 దరఖాస్తులకు ఆమోదం లభించింది.

ఎలక్ట్రానిక్ మాన్యుఫ్యాక్చరింగ్ క్లస్టర్లు (ఈఎంసీ):

ఈఎంసీ పథకం కింద 19 గ్రీన్‌ఫీల్డ్ ఈఎమ్ సిలు , 3 కామన్ ఫెసిలిటీ సెంటర్‌లు (సి ఎఫ్ సి) 3,464 ఎకరాల విస్తీర్ణంలో రూ. 1529 కోట్ల ప్రభుత్వ గ్రాంట్-ఇన్-ఎయిడ్ సహా ప్రాజెక్ట్ వ్యయం రూ. 3,732 కోట్ల తో దేశవ్యాప్తంగా 15 రాష్ట్రాల్లో ఆమోదించబడ్డాయి.

జంటనగరాల ప్రజలను విశేషంగా ఆకర్షిస్తున్న ఏఎంఆర్ ప్లానెట్ క్రిస్మస్ ట్రీ

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్)సికింద్రాబాద్ లోని ఏఎంఆర్ ప్లానెట్ మాల్ లో జంట నగరాల్లో ఎత్తైన క్రిస్మస్ చెట్టును ఏర్పాటు చేసారు.ఇది అవరల్డ్-క్లాస్-స్మాల్, ఆర్ట్-ఆఫ్-ఆర్ట్ ఫెసిలిటీస్, "స్థానిక హ్యాంగ్‌అవుట్ డెస్టినేషన్"లో స్థానం కల్పించబడింది.దీనిని స్టైల్‌యూనియన్, హెల్త్ ఉ గ్లో, బాడీషాప్, మాంటెకార్లో, లీ కూపర్, యుఎస్‌పోలో, జాన్‌ప్లేయర్స్, జివామే, మినిసో, ఎత్నిసిటీ, మోచి, క్రోక్సాండ్విజన్ ఎక్సైర్లిక్స్, క్రీమ్, ర్యాప్ ఇట్ ఫ్రాంకీ, గోల్కొండ ఎక్స్‌ప్రెస్ రైలు రెస్టారెంట్, మిల్క్‌షేక్ మరియు స్వీజ్ తయారు చేసారు.ఈ సందర్భంగా, ఐడియల్ మల్టీప్లెక్స్ డైరెక్టర్, రాకేష్ కుమార్ మాట్లాడుతూ, "మేము ఏఎంఆర్ ప్లానెట్ మాల్ లో దీనిని ఇటీవల ప్రారంభించాము మరియు కష్టమర్ల నుండి ప్రతిస్పందనను లబించిన్దన్నారు. అనంతరం ఐడియల్ మల్టీప్లెక్స్ డైరెక్టర్ అనంత్ శాగంటి మాట్లాడుతూ మొదటిమల్లిన్ సికింద్రాబాద్,మౌలాలియాండిట్స్‌కి ఆనుకొని ఉన్న ప్రాంతాలకు సంబరాన్ని కలిగిస్తునన్నాడు.ఇది ఎంట్రీ ర్యాంప్‌లు, హ్యాండికాప్-ఫ్రెండ్లీ పార్కింగ్ మరియు హ్యాండికాప్-ఫ్రెండ్లీ వాష్‌రూమ్‌లతో సహా అంతర్జాతీయ చలనశీలత ప్రమాణాలను అనుసరిస్తుంది.

ఆక్సిజన్ నిల్వలపై రాష్ట్రాలను అప్రమత్తం చేసిన కేంద్రం

న్యూఢిల్లీ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చైనా తదితర దేశాల్లో కోవిడ్-19 మహమ్మారి మరోసారి సవాల్ విసురుతుండటంతో కేంద్ర ప్రభుత్వం ముందస్తు చర్యలను ముమ్మరం చేసింది. ఇన్ఫెక్షన్లు పెరగకుండా నిరోధించేందుకు నిరంతర నిఘా పెట్టింది. అత్యవసర పరిస్థితుల్లో దీటుగా వ్యవహరించేందుకు సన్నాహాలు చేస్తోంది. మెడికల్ ఆక్సిజన్‌ను అందుబాటులో ఉంచుకోవాలని అన్ని రాష్ట్రాలకు సూచించింది. కోవిడ్ నిరోధక మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ పాటించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కేంద్ర ఆరోగ్య శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయ ప్రజలను కోరారు. క్రిస్టమస్, నూతన సంవత్సర వేడుకల నేపథ్యంలో ప్రతి ఒక్కరూ మాస్క్ ధరించాలని, టీకాలు వేయించుకోవాలని కోరారు.కోవిడ్-19 వ్యాప్తిని నిరోధించేందుకు కేంద్ర ప్రభుత్వం సూచనలను జారీ చేసింది. విదేశాల నుంచి వచ్చే ప్రయాణికుల్లో 2 శాతం మంది నుంచి రాండమ్ శాంప్లింగ్ తీసుకుని పరీక్షలు చేయాలని తెలిపింది. ఈ నిబంధన శనివారం నుంచి అమల్లోకి వచ్చింది. ఆరోగ్య కేంద్రాలు కోవిడ్-19 విషయంలో ఏ విధంగా సన్నద్ధంగా ఉన్నాయో తెలుసుకునేందుకు డిసెంబరు 27న దేశవ్యాప్తంగా మాక్ డ్రిల్స్ నిర్వహిస్తారు.

మహిళలు రాజకీయంగా, సామాజికంగా ముందుకు రావాలి

టెలికాం పరికరాల తయారీ సంస్థలకు మార్కెట్ మద్దతును అందించడానికి నిపుణుల బృందం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:చైనా నుంచి టెలికాం పరికరాల దిగుమతికి సంబంధించి టెలికాం పరికరాల తయారీ సంస్థల నుంచి ఫిర్యాదులు అందాయి. పరికరాలను సమకూర్చుకునే వేలంలో పాల్గొనడానికి అర్హత పొందేందుకు, స్థాపిత లేదా భారతదేశంతో భూ సరిహద్దులను పంచుకునే దేశాల్లో ప్రయోజనకరమైన యాజమాన్యాన్ని కలిగి ఉన్న కంపెనీల నమోదును భారత ప్రభుత్వం తప్పనిసరి చేసింది. అలాగే, దిగుమతి చేసుకున్న వస్తువుల గురించి తప్పుడు సమాచారం అందించడాన్ని నివారించడానికి హెచ్ఎస్ కోడ్‌లను క్రమబద్ధీకరించడానికి, వర్గీకరించడానికి ప్రభుత్వం చర్యలు చేపట్టింది.

ఉత్పత్తి ఆధారిత ప్రోత్సాహక (పీఎల్ఐ), ప్రజా సేకరణలు (భారత్‌లో తయారీకి ప్రాధాన్యత) (పీపీపీ-ఎంఐఐ) వంటి పథకాల ద్వారా దేశీయ టెలికాం తయారీ పరిశ్రమ ప్రోత్సాహకాలు అందుకుంటోంది. దేశంలో టెలికాం, నెట్‌వర్కింగ్ ఉత్పత్తుల తయారీని ప్రోత్సహించడం పీఎల్ఐ పథకం లక్ష్యం. అదే సమయంలో పీపీపీ-ఎంఐఐ విధానం దేశీయ తయారీదారులకు ప్రజా సేకరణల విషయంలో ప్రాధాన్యత ఇస్తుంది. దేశీయంగా తయారైన పరికరాల ఎగుమతిని ప్రోత్సహించే చర్యలను సిఫార్సు చేసేందుకు టెలికమ్యూనికేషన్స్ విభాగం ఒక నిపుణుల కమిటీని నియమించింది.

10.03.2021న, టెలికాం లైసెన్స్‌లలో ఒక సవరణను టెలికమ్యూనికేషన్స్ విభాగం జారీ చేసింది. లైసెన్స్‌దారులంతా తమ టెలికాం నెట్‌వర్కుల ద్వారా విశ్వసనీయ ఉత్పత్తులను మాత్రమే 15.06.2021 నుంచి అందుబాటులోకి తీసుకురావాలని ఆ సవరణలో ఆదేశించడం జరిగింది. టెలికమ్యూనికేషన్ పరికరాలు విశ్వసనీయ ఉత్పత్తులో, కాదో అంచనా వేయడానికి, లైసెన్సుదార్లకు తెలియజేయడానికి వీలు కల్పించేలా ఒక పోర్టల్‌ను (www.trustedtelecom.gov.in) కూడా ప్రారంభించడం జరిగింది.

రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానం రూపంలో సమాచార ప్రసార శాఖ సహాయ మంత్రి శ్రీ దేవుసిన్హ్ చౌహాన్ ఇవాళ ఈ సమాచారాన్ని అందించారు.

ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక కార్డియాక్ సెంటర్‌కు ప్రారంభోత్సవం

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:ఎల్ఎల్‌సి ఇండియా హాస్పిటల్‌లో అత్యాధునిక క్యాథ్ ల్యాబ్‌తో కూడిన కొత్త హై ఎండ్ కార్డియాక్ సెంటర్‌ను ఎన్ఎల్‌సి ఇండియా లిమిటెడ్ సిఎండీ శ్రీ రాకేష్ కుమార్ ప్రారంభించారు.

తమిళనాడులోని కడలూరు జిల్లాలో ఉన్న ఏకైక అధునాతన క్యాథ్ ల్యాబ్ ఇది. ఎన్ఎల్‌సి ఇండియా హాస్పిటల్ మరియు వాటాదారులచే సూచించబడిన రోగులకు కార్డియాలజీ ఔట్ పేషెంట్ సేవలు మరియు ఇన్‌పేషెంట్ చికిత్సను ఈ కేంద్రం అందిస్తుంది. కరోనరీ యాంజియోగ్రామ్, ఎమర్జెన్సీ మరియు ఎలక్టివ్ కరోనరీ పెరిఫెరల్ యాంజియోప్లాస్టీ, పేస్-మేకర్ ఇంప్లాంటేషన్ వంటి చికిత్సలు ఇక్కడ అందుబాటులో ఉన్నాయి.

అన్ని వైద్యపరమైన అత్యవసర పరిస్థితులను నిర్వహించడానికి కేంద్రం సన్నద్ధమవుతుంది. క్యాథ్ ల్యాబ్ అన్ని సౌకర్యాలతో (3 ఈఆర్, 6 సిసియు, 2 రికవరీ, 5 వార్డులు, 6 సెమి ప్రైవేట్ మరియు 3 సింగిల్ రూమ్ బెడ్‌లు) 25 పడకల కార్డియాక్ సౌకర్యంతో ఏర్పాటు చేయబడింది. వచ్చే నెల నాటికి ఈ సదుపాయం పూర్తి స్థాయిలో అందుబాటులోకి రానుంది.

నెయ్‌వేలి టౌన్‌షిప్ ఏరియాలో ఐపీ ఆధారిత నిఘా వ్యవస్థ ప్రాజెక్ట్‌ను సెంట్రల్ కంట్రోల్ రూమ్‌లో శ్రీ కుమార్ ప్రారంభించారు. స్మార్ట్ సిటీ ప్రాజెక్ట్‌లో భాగంగా నెయ్‌వేలి టౌన్‌షిప్‌లో భద్రతను మెరుగుపరచడం ఈ వ్యవస్థ యొక్క లక్ష్యం. ఈ ప్రాజెక్టులో భాగంగా రూ. 13.40 కోట్ల వ్యయంతో 322 బుల్లెట్ కెమెరాలు మరియు 14 ఆటోమేటిక్ నంబర్ ప్లేట్ కెమెరాలు, వ్యూహాత్మక మరియు కీలకమైన ప్రదేశాలలో ఏర్పాటు చేయబడ్డాయి.

10 సంవత్సరాల క్రితం ఆధార్ పొందినవాళ్లు అన్ని వివరాలను నవీకరించుకోవాలని ప్రజలకు ఉడాయ్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:10 సంవత్సరాల క్రితం ఆధార్ పొందిన ప్రజలు, గత 10 సంవత్సరాల్లో వివరాలను నవీకరించని వాళ్లు, ఆధార్ కోసం సమర్పించిన వివరాలను నవీకరించుకోవాలని భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ (ఉడాయ్) విజ్ఞప్తి చేసింది.

దేశ ప్రజలు సంబంధిత పత్రాలను (గుర్తింపు రుజువు, చిరునామా రుజువు) ఆన్‌లైన్ ద్వారా ఎఎంజీటస్ట్రజీజీతీ పోర్టల్‌లో అప్‌లోడ్ చేయడం ద్వారా, లేదా సమీపంలోని ఆధార్ కేంద్రాన్ని సందర్శించడం ద్వారా ఆధార్‌ను నవీకరించుకోవచ్చు.

గత దశాబ్ద కాలంగా, భారతదేశంలో నివాసితుల గుర్తింపు రుజువుగా ఆధార్ సంఖ్యను సార్వత్రికంగా ఆమోదిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 319 పథకాలు సహా మొత్తం 1100కు పైగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాల ప్రయోజనాలు ప్రజలకు అందించడానికి ఆధార్ ఆధారిత గుర్తింపును ఉపయోగిస్తున్నారు.

బ్యాంకులు, ఎన్‌బీఎఫ్‌సీలు మొదలైన అనేక ఆర్థిక సంస్థలు కూడా ఖాతాదారులను చేర్చుకోవడానికి, నిరాటంక సేవలు అందించడానికి ఆధార్‌ను ప్రామాణికంగా తీసుకుంటున్నాయి.

దేశ ప్రజలు తమ ఆధార్‌లను ప్రస్తుత గుర్తింపు రుజువు, చిరునామా రుజువుతో నవీకరించుకోవడం మంచిది.

ఆధార్ వివరాలను నవీకరించడం వల్ల జీవన సౌలభ్యం, మెరుగైన సేవల పంపణీ, ఖచ్చితమైన గుర్తింపు లభిస్తుంది. నివాసితులు తమ వివరాలను నవీకరించుకోవాలని ఉడాయ్ ఎల్లప్పుడూ ప్రోత్సహిస్తుంది. నవంబర్ 09, 2022న ప్రకటించిన ఆధార్ (నమోదు, నవీకరణ) (పదో సవరణ) నిబంధనలు-2022 ఆ దిశగా వేసిన మరో అడుగు.

ఆధార్ సమాచార నిధిలో నిరంతర ఖచ్చితత్వం కోసం సంబంధిత పత్రాలను నవీకరించమని ఉడాయ్ మరోసారి దేశ ప్రజలను కోరింది, ఆ దిశగా ప్రోత్సహిస్తోంది.

మోదీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఒకటి: శ్రీ జ్యోతిరాదిత్య సింధియా

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:మోదీ ప్రభుత్వం ప్రధానంగా దృష్టి సారించిన రంగాల్లో ఆరోగ్య సంరక్షణ ఒకటి అని కేంద్ర పౌర విమానయాన, ఉక్కు శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య సింధియా అన్నారు. ఈరోజు ఢిల్లీలో విలేకరులతో శ్రీ జ్యోతిరాదిత్య సింధియా మాట్లాడారు. సమగ్ర ఆరోగ్య సంరక్షణకు విధానం అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అనారోగ్యానికి కారణమయ్యే కారకాలను తొలగించడం, వ్యాధుల చికిత్స ను సమ్మిళితం చేయడం ద్వారా ఆరోగ్యంతో పాటు స్వస్థత పై దృష్టి సారించిందని అన్నారు. గత 7-8 ఏళ్లలో భారతదేశంలో ఆరోగ్య రంగంలో జరిగిన పని గత 70 సంవత్సరాల కాలంలో ఎప్పుడూ జరగలేదని ఆయన అన్నారు.

ప్రజలందరికి సరసమైన మరియు నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ అందించడానికి గత 8 సంవత్సరాల కాలంలో ఆరోగ్య రంగంలో మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని శ్రీ జ్యోతిరాదిత్య సింధియా అన్నారు.ఆరోగ్య రంగంలో సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగిస్తున్నామని శ్రీ సింధియా అన్నారు. సరసమైన ధరకు చికిత్స, ఔషధాలు అందించడం, గ్రామ స్థాయిలో ఆధునిక ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు అభివృద్ధి చేయడం, మానవ వనరుల అభివృద్ధి, వ్యాధి నివారణ ఆరోగ్య సంరక్షణ ప్రోత్సహించడం, ఆరోగ్య సంరక్షణ అందించడానికి పెంచడానికి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం లాంటి అంశాలకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి వివరించారు.

ఆరోగ్య సంరక్షణలో 'అంత్యోదయ' దార్శనికతను అమలు చేయడం ద్వారా మోడీ ప్రభుత్వం నాణ్యమైన అత్యవసర ఆరోగ్య సంరక్షణ సేవలు మరియు సరసమైన ధరలకు మందులు అందుబాటులోకి తెచ్చిందని శ్రీ సింధియా అన్నారు. ఆయుష్మాన్ భారత్ లో భాగంగా అమలు జరుగుతున్న ప్రధానమంత్రి జన్ ఆరోగ్య యోజన (పి ఎం-జె) ప్రపంచంలోనే అతిపెద్ద ఆరోగ్య బీమా పథకం గా గుర్తింపు పొందిందని తెలిపారు.పథకం అమలుకు కేంద్ర ప్రభుత్వం పూర్తి స్థాయిలో ఆర్థిక సహాయం అందిస్తుందని ఆయన అన్నారు. పీఎంజే కింద సుమారు 10.74 కోట్ల పేద, నిస్సహాయ కుటుంబాలు (సుమారు 50 కోట్ల మంది లబ్ధిదారులు) ద్వితీయ, తృతీయ స్థాయి ఆసుపత్రుల్లో చేరే సమయంలో ప్రయోజనం పొందుతున్నాయని అన్నారు. దేశంలో 17.6 కోట్ల ఆయుష్మాన్ కార్డులు మంజూరు అయ్యాయని శ్రీ సింధియా తెలిపారు. ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు 28,800 కి పైగా ప్రభుత్వ , ప్రైవేటు ఆసుపత్రులను గుర్తించామని ఆయన చెప్పారు. ప్రధాన మంత్రి భారతీయ జన ఔషధి పరియోజన (పిఎం బిజెపి) పథకం కింద దేశవ్యాప్తంగా ఉన్న 8,800 జన ఔషధి ఫార్మసీ అవుట్ కేంద్రాల్లో 1,800 కంటే ఎక్కువ మందులు సరసమైన మరియు అధిక నాణ్యత గల అందుబాటులో ఉన్నాయని ఆయన అన్నారు.

ఆరోగ్య సంరక్షణకు ప్రాధాన్యత ఇస్తున్న కేంద్ర ప్రభుత్వం ప్రజలకు దగ్గరగా ఆరోగ్య సేవలను అందుబాటులోకి తీసుకు రావడానికి చర్యలు అమలు చేస్తున్నాదని శ్రీ సింధియా తెలిపారు. దీనిలో భాగంగా స్థిరమైన ప్రాథమిక ఆరోగ్య సంరక్షణ అందించడానికి ఆయుష్మాన్ భారత్ హెల్త్ , వెల్ నెస్ కేంద్రాలు ఏర్పాటు అవుతాయని శ్రీ సింధియా చెప్పారు. ఆరోగ్య సంరక్షణ అందించేందుకు గ్రామాల్లో పరీక్షల కోసం మెరుగైన సౌకర్యాలతో పరీక్ష కేంద్రాలు నెలకొల్పి సకాలంలో చికిత్స కోసం వ్యాధులను గుర్తిస్తున్నారని మంత్రి తెలిపారు. 2014కు ముందు దేశంలో 400 కంటే తక్కువ వైద్య కళాశాలలు ఉండేవని, గత ఎనిమిదేళ్లలో 200కు పైగా కొత్త వైద్య కళాశాలలు నెలకొల్పామని చెప్పారు. వైద్య విద్య ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండేలా కేంద్ర ప్రభుత్వం చర్యలు అమలు చేస్తున్నదని అన్నారు. దేశంలో 2014 కి ముందు ఏడు ఎయిమ్స్ మాత్రమే ఉన్నాయని తెలిపిన మంత్రి కేంద్ర ప్రభుత్వ పథకం కింద 22 కొత్త ఎయిమ్స్ ఏర్పాటుకు ఎయిమ్స్ ఆమోదం లభించింది అని అన్నారు.

యోగా మరియు ఆయుష్ పై ప్రజలకు అవగాహన ఎక్కువగా ఉందని మంత్రి తెలియజేశారు. ప్రపంచంలో యోగా పట్ల ఆకర్షణ పెరిగింది అని అన్నారు. స్వచ్ఛ భారత్ అభియాన్ అనేక వ్యాధుల నివారణకు సహకరించిందని తెలిపిన శ్రీ సింధియా పోషణ్ అభియాన్ మరియు జల్ జీవన్ మిషన్ పోషకాహార లోపాన్ని నియంత్రించడంలో సహాయపడుతున్నాయి అని తెలిపారు.

సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించడం వల్ల మారుమూల ప్రాంతాల్లో నివసిస్తున్న ప్రజలు కూడా నగరాల వైద్యుల నుంచి ప్రాథమిక సంప్రదింపులు పొందగలుగుతున్నారని శ్రీ సింధియా అన్నారు. నేషనల్ టెలిమెడిసిన్ సర్వీస్ ? ఇ సంజీవని వ్యాధుల నిర్ధారణ, చికిత్స మరియు నిర్వహణ రిమోట్ గా ప్రారంభించడానికి ఐసిటి ని వినియోగిస్తున్నదని శ్రీ సింధియా వివరించారు. సమగ్ర డిజిటల్ ఆరోగ్య మౌలిక సదుపాయాలను అభివృద్ధి చేయడానికి కేంద్ర ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ ను ప్రారంభించిందని శ్రీ సింధియా తెలిపారు.

'పరీక్షా పేచర్చా 2023'లో పాలుపంచుకోండి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: పరీక్షా పే చర్చా రిజిస్ట్రేషన్ల కోసం,.. ష్టబిబిజూబ://తినినీలజీబివతినిటతిజీ.ఎఎణనీల.తిని/జూజూఇ-2023 పోర్టల్ 2022,.. నవంబర్ 25నుంచి, డిసెంబర్ 30వ తేదీవరకూ అందుబాటులో ఉంటుంది.

"పరీక్ష పే చర్చ 2023" పేరిట జనవరిలో నిర్వహించే 6వ విడత కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రి అర్జున్ ముండా ఈరోజు విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను కోరారు. జాతీయ వేదికపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ద్వారా మార్గదర్శకత్వం పొందే అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా కేంద్రమంత్రి వారిని ఆహ్వానించారు.

జీవితాన్ని ఒక పండుగలా గడిపేందుకు వీలుగా పరీక్షల ఒత్తిడిపై చర్చించి, ఒత్తిడిని అధిగమించడానికి దేశవ్యాప్తంగా, విదేశాల్లోను ఉన్న విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు కూడా ప్రధానితో నేరుగా సంభాషించేందుకు వీలుగా "పరీక్ష పే చర్చ" అనే విశిష్ట కార్యక్రమాన్ని రూపొందించారు., విద్యార్థులు వారి ఆకాంక్షలు, లక్ష్యాలన్నింటినీ నెరవేర్చుకునేలా వారిలో స్ఫూర్తిని నింపేందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈ కార్యక్రమం ద్వారా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కూడా సంభాషిస్తారు.

కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని పాఠశాల విద్య-అక్షరాస్యతా శాఖ గత ఐదేళ్లుగా ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ వస్తోంది. ఈ కార్యక్రమంకోసం 9 నుంచి 12 తరగతుల వరకు గల పాఠశాల విద్యార్థులను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఎంపిక చేస్తారు. ఆన్‌లైన్ ద్వారా సృజనాత్మక రచనల పోటీ నిర్వహణతో ఈ ఎంపిక జరుగుతుంది. ఇందుకోసం ష్టబిబిజూబ://తినినీలజీబివతినిటతిజీ.ఎఎణనీల.తిని/జూజూఇ-2023/ అనే పోర్టల్ ద్వారా పేర్లను నమోదు చేసుకోవచ్చు. 2022 నవంబరు 25 నుంచి డిసెంబరు 30వ తేదీవరకూ వర పేర్లను రిజిస్టర్ చేసుకోవచ్చు. ఈ దిగువ జాబితాలో పొందుపరిచిన ఇతివృత్తాలపై రచనల పోటీ నిర్వహిస్తారు.

విద్యార్థులకు కేటాయించిన ఇతివృత్తాలు

1. మీ స్వాతంత్ర్య సమరయోధులను గురించి తెలుసుకోండి

మీ రాష్ట్రం లేదా ప్రాంతంలోని స్వాతంత్ర్య సమరయోధుల గురించి ఎలాంటి జీవిత కథలు విన్నారు? వారి జీవితం నుంచి మీరు ఎలాంటి స్ఫూర్తిని పొందుతారు? మీ దేశానికి మీరు ఎలా సేవ చేయాలని అనుకుంటున్నారు?

2. మన సంస్కృతి మనకు గర్వకారణం

మీ రాష్ట్ర సంస్కృతికి సంబంధించిన ప్రత్యేకత ఏమిటి? ఆ సంస్కృతిలోని ఏయే అంశాలు దేశానికే గర్వకారణంగా మీరు భావిస్తున్నారు?

3. నా పుస్తకం నాకు స్ఫూర్తి

మిమ్మల్ని గొప్పగా తీర్చిదిద్దిన పుస్తకం ఏది? ఎందుకు?

4. భావితరాల కోసం పర్యావరణాన్ని కాపాడండి

సుస్థిర అభివృద్ధి గురించి మీకున్న భావనలు, ఆలోచనలు ఏమిటి? వాతావరణంలో పెనుమార్పులతో మన భావితరాలకు ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయని మీరు అంచనా వేస్తున్నారు? మన పర్యావరణ రక్షణకు మనం ఎలాంటి చర్యలు తీసుకోవాలి? సుస్థిర అభివృద్ధికి విద్యార్థిగా మీరు ఎలా సహకరించగలరు?

5. నా జీవితం, నా ఆరోగ్యం

ఆరోగ్యంగా ఉండడం ఎందుకు ముఖ్యం? మంచి ఆరోగ్యంతో ఉండటానికి మీరు ఏం చేస్తారు?

6.నా స్టార్టప్ కల

జీవితంలో విజయం సాధించడానికి, అలాగే దేశ ఆర్థిక వ్యవస్థకు, పని సంస్కృతికి దోహదపడటానికి వీలుగా స్వావలంబన సాధించాలంటే విద్యార్థులలో వ్యవస్థాపకత, ఔత్సాహిక క్రియాశీలత అవసరం. మీ సొంత స్టార్టప్‌పై మీరు కంటున్న కలలు ఏమిటి?

7.స్పేస్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, గణితం (ఎస్.టి.ఇ.ఎం.-స్టెమ్) విద్య/ ఎల్లలు లేని అధ్యయనం

విద్యార్థుల పాఠ్యాంశాల ఎంపికలో 2020వ సంవత్సరపు జాతీయ విద్యావిధానం (ఎన్.ఇ.పి.-2020) ఎంతో సౌలభ్యాన్ని అందిస్తుంది. నచ్చిన సబ్జెక్టులను ఎంచుకోవడానికి, సొంత మార్గాన్ని ఎంచుకునేందుకు, తమకు నచ్చిన వృత్తిని కొనసాగించడానికి విద్యార్థులకు తగిన స్వేచ్ఛ ఉంటుంది. విజ్ఞానశాస్త్రం (సైన్స్), గణితానికి అతీతమైన జీవితం కూడా ఉంది. దీని గురించి మీరు ఏమనుకుంటున్నారు? విద్యపై పరివర్తనా పూర్వకమైన ఈ సిఫార్సులతో ఎలాంటి సవాళ్లు ఎదురవుతాయని మీరు భావిస్తున్నారు? మీ సూచనలు, సలహాలు ఏమిటి?

8.పాఠశాలల్లో అధ్యయనానికి ఆట బొమ్మలు-క్రీడలు

విషయాలు నేర్చుకోవడానికి ఆట బొమ్మలు-క్రీడలు కూడా ఒక కారణం కావచ్చు. మాధ్యమిక స్థాయిలో ఆటబొమ్మలు-క్రీడలతో విద్యార్థుల అధ్యయనం అన్న అంశంపై మీ అభిప్రాయాన్ని రాయండి.

1.మన వారసత్వం

అభ్యాసకుల పరిపూర్ణ అభివృద్ధి లక్ష్యంగా 'భారతీయ' సాంప్రదాయ జ్ఞానాన్ని బోధించడంలో కీలకమైన అంశాలు ఏమిటి? మీరు చేపట్టే పాఠశాల పరిధిలోని ప్రాంతాలలో సమగ్రపరుస్తూ, ఈ అంశాన్ని బోధించేందుకు మీరు ఎలాంటి ప్రణాళిక రూపొందించుకుంటారు. ?

2.అభ్యాసానికి అనువైన పరిస్థితులకు దోహదపడటం

మీ అభ్యాసకుల మెరుగైన అభ్యాసం, మనోభావాలకు ప్రాధాన్యం, మానసిక క్షేమం కోసం ఆరోగ్యకరమైన, అనుకూలమైన తరగతి గది వాతావరణాన్ని కల్పించడంలో ఉపాధ్యాయుడుగా మీ పాత్ర ఏమిటి? అభ్యాసకులందరి భాగస్వామ్యం, అభ్యాసం సక్రమంగా జరిగేలా నిర్ధారించడానికి కార్యకలాపాలను ఎలా రూపొందిస్తారు? 'విద్యార్థులు పరస్పరం ఒకరినుంచి మరొకరు నేర్చుకునే అధ్యయనం సాగించే పీర్ లెర్నింగ్'పై మీ ఆలోచనలు, అభిప్రాయం ఏమిటి?

3.నైపుణ్యం కోసం విద్య

నైపుణ్య విద్య చాలా ముఖ్యం. మన దేశంలో నైపుణ్య విద్యను అందించడానికి మొత్తం విద్యావ్యవస్థను మార్చాల్సిన అవసరం ఉన్నప్పటికీ, మాధ్యమిక విద్యార్థులలో వృత్తి విద్యను ప్రోత్సహించడం ప్రస్తుతం తక్షణావసరంగా ఉంది. ఎందుకంటే చాలా మంది విద్యార్థులు విద్యావేత్తలు/ఉన్నత విద్యను అభ్యసించడానికి ఇష్టపడరు, బదులుగా జీవితంలో ముందుకు సాగడానికి వివిధ మార్గాలను అన్వేషించాలని వారు అనుకుంటున్నారు. దీనిపై మీ ఆలోచనలు, భావనలు ఏమిటి?

4.తక్కువ పాఠ్యాంశాల భారం-పరీక్షలంటే భయం లేని విధానం

తాము ఏమి నేర్చుకుంటాం, ఎలా నేర్చుకుంటాం అనే దానిపై విద్యార్థులు తగిన ఆత్మవిశ్వాసం కలిగి ఉండేలా చూసేందుకు వారికి అనుభవపూర్వక అభ్యాసం, ప్రాజెక్ట్ ఆధారిత పాఠ్యాంశాల అధ్యయనం అందుబాటులో ఉండాలి; దీనితో వారిపై పరీక్షల ఒత్తిడి అదే తగ్గిపోతుంది. ఎన్.ఇ.పి. 2020లో పొందుపరిచిన ఈ అంశాన్ని అమలు చేయడానికి ఉపాధ్యాయుడుగా మీరు ఎలాంటి కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుంది.?

5.భవిష్యత్తు విద్యా సవాళ్లు

మీ అభిప్రాయం ప్రకారం విద్యాపరంగా ప్రస్తుతం ఎదురయ్యే సవాళు ఏమిటి? విద్యాభ్యాస పరంగా అంచనాలలో వచ్చిన మార్పులను తట్టుకునేందుకు వీలుగా పాఠశాలను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను, పిల్లలను ఎలా సిద్ధం చేయాలి?

తల్లిదండ్రుల కోసం కేటాయించిన ఇతివృత్తాలు

1.నా బిడ్డ, నా గురువు

మీ బిడ్డ ద్వారా మీకు నేర్చుకున్న ఆసక్తికరమైన విషయం ఏమిటి? మీరు దానిని ఎలా నేర్చుకున్నారు, దానికి ఎలా అలవాటు పడ్డారు.? మన పిల్లల అభిరుచులకు అనుగుణంగా మారడం ఎందుకు ముఖ్యం.?

2.వయోజన విద్య- అందరినీ అక్షరాస్యులుగా మార్చడం

మీ అభిప్రాయం ప్రకారం వయోజన విద్య ప్రాముఖ్యత ఏమిటి? దేశ సాధికారతకు అది ఎలా దోహదపడుతుంది? ఆధునిక సమస్యలపై పెద్దల అవగాహనకు పిల్లలు ఎలా సహకరించగలరు?

3.కలిసి నేర్చుకోవడం, కలసి పెరగడం

పాఠశాలలో చదువుకునే మీ చిన్నారిని ఇంట్లో మీరు ఎలా అభినందిస్తారు? మీ పిల్లల ఆరోగ్యకరమైన అభ్యాస ప్రక్రియలో తల్లిదండ్రులుగా మీ పాత్ర గురించి సృజనాత్మకంగా రచన చేయండి.

మై గవ్(ఓఎఉనీల) పోర్టల్ ద్వారా నిర్వహించిన పోటీల్లో ఎంపికైన సుమారు 2,050 మంది విద్యార్థులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులకు పి.పి.సి. కిట్లను కానుకలుగా ప్రదానం చేస్తారు. అలాగే, జాతీయ విద్యా పరిశోధన శిక్షణా మండలి (ఎన్.సి.ఇ.ఆర్.టి.) డైరెక్టర్ నుంచి వారికి ప్రశంసా పత్రాన్ని అందిస్తారు.

'21వ శతాబ్దపు స్వర్ణ భారతదేశాన్ని నిర్మించడానికి కట్టుబడి ఉన్నందున, దేశ సమగ్ర అభివృద్ధికి విద్యార్థుల సమగ్ర అభివృద్ధి అవసరమని ప్రధాని ప్రతినిత్యం చెబుతూ ఉంటారని కేంద్రమంత్రి అర్జున్ ముండా ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. 'పరీక్షా పే చర్చా' వంటి గొప్ప సంవాద కార్యక్రమం ఈ సమగ్ర ప్రచారానికి అనుసంధానంగా ఉంటుంది. స్ఫూర్తిదాయకం, ప్రేరణాత్మకమైన ఈ కార్యక్రమంలో పాల్గొనవలసిందిగా మా విద్యార్థులకు నేను విజ్ఞప్తి చేస్తున్నాను, ప్రత్యేకించి ఏకలవ్య మోడల్ గురుకుల పాఠశాలలు, ఆశ్రమ పాఠశాలల విద్యార్థులు, ప్రీ-మెట్రిక్ స్కాలర్స్‌ను, ఉపాధ్యాయులను, తల్లిదండ్రులను ఈ ప్రేరణాత్మక కార్యక్రమానికి ఆహ్వానిస్తున్నాను." అన్నారు.

2023 సీజన్‌కుగాను కొప్రాకు కనీస మద్దతు ధరలను ఆమోదించిన క్యాబినెట్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:గౌరవనీయ ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల క్యాబినెట్ కమిటీ 2023 సీజన్‌లో కొప్రాకు కనీస మద్దతు ధరలను (ఎంఎస్‌పిలు) ఆమోదించింది. వ్యవసాయ ఖర్చులు, ధరలు మరియు ప్రధానంగా కొబ్బరి పండించే రాష్ట్రాల అభిప్రాయాల కమిషన్ సిఫార్సుల ఆధారంగా ఆమోదం లభిస్తుంది.

సగటు నాణ్యతగల మిల్లింగ్ కొప్రాకు ఎంఎస్‌పి క్వింటాల్‌కు రూ. 10860. బాల్ కొప్రాకు 2023 సీజన్‌కు క్వింటాల్‌కు రూ.11750. ఇది గత ఏడాదితో పోలిస్తే మిల్లింగ్ కొప్రాకు రూ. 270, బంతి కొప్రాకు రూ.750 అధికం. మొత్తం భారతదేశ సగటు ఉత్పత్తి వ్యయం కంటే మిల్లింగ్ కొప్రాకు 51.82 శాతం మరియు బాల్ కొప్రాకు 64.26 శాతం మార్జిన్‌ని నిర్ధారిస్తుంది. 2023 సీజన్‌లో ప్రకటించిన కొప్రా ఎంఎస్‌పి 2018-19 బడ్జెట్‌లో ప్రభుత్వం ప్రకటించిన విధంగా మొత్తం భారతదేశం వెయిటెడ్ సగటు ఉత్పత్తి వ్యయం కనీసం 1.5 రెట్ల ఎంఎస్‌పిని నిర్ణయించే సూత్రానికి అనుగుణంగా ఉంది.

కొబ్బరి పెంపకందారులకు మెరుగైన రాబడిని అందించడానికి మరియు వారి సంక్షేమాన్ని గణనీయంగా మెరుగుపరచడానికి ఇది ముఖ్యమైన మరియు ప్రగతిశీల నిర్ణయాల్లో ఒకటి.

నేషనల్ అగ్రికల్చరల్ కోఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఎన్ఏఎఫ్ఈడీ) మరియు నేషనల్ కోఆపరేటివ్ కన్స్యూమర్స్ ఫెడరేషన్ (ఎన్‌సిసిఎఫ్) ధర మద్దతు పథకం (పిఎస్ఎస్) కింద కొప్రా మరియు పొట్టు తీసిన కొబ్బరి సేకరణకు సెంట్రల్ నోడల్ ఏజెన్సీలు (సిఎన్ఏలు)గా కొనసాగుతాయి.

పెత్తందారీ పోకడలతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి..

- మంత్రి, టీడీపీ సీనియర్ నేత పత్తిపాటి పుల్లారావు

అమరావతి డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);: సీఎం జగన్ పై మాజీ మంత్రి, టీడీపీ సీనియర్ నేత పత్తిపాటి పుల్లారావు మండిపడ్డారు. "పెత్తందారీ పోకడలతో రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌రెడ్డి.. తన అవలక్షణాల్ని ఎదుటివారికి ఆపాదిస్తున్నారు. ఒకటే రాష్ట్రం... ఒకే కుటుంబం అని జగన్ రెడ్డి చెప్పడం హాస్యాస్పదం. హైదరాబాద్, తాడ

వరి నాట్లు వేసిన జిల్లా కలెక్టర్.. కుమారుడితో కలిసి పొలంలో సందడి..

అమరావతి: డిసెంబర్ 25:డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్ను శుక్లా తన కుమారుడితో కలిసి వరి నాట్లను పరిశీలిస్తూ సందడి చేశారు. పొలంలోకి దిగి కుమారుడితో కలిసి వరి నాటు వేయించి రైతులను ఆహ్లాదపరిచారు. జిల్లాలోని కామనగరువు గ్రామంలోని వ్యవసాయ క్షేత్రంలో రబీ సీజన్ లో వ్యవసాయ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించేందుకు వెళ్ళిన ఆయన రైతులతో మాట్లాడారు. తన కుమారుడితో కలిసి పొలంలో దిగి వరి నాట్ల పద్ధతిని పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీలో సాగునీటి సమస్య ఉత్పన్నం కాకుండా తక్కువ కాల పరిమితి కలిగిన అధిక దిగుబడుల నిచ్చే వరి వంగడాలను ఎంపిక చేసుకోవాలని సూచించారు.

ఏటా సాగు చేసే సాంప్రదాయ రకాలకు బదులుగా ఆయా ప్రాంతాల నేల స్వభావానికి అనుగుణమైన కొత్త వరి వంగడాలను వ్యవసాయ శాస్త్రవేత్తల సిఫార్సుల మేరకు వినియోగించాలన్నారు. రసాయనిక ఎరువులు, క్రిమిసంహారక మందులను అవసరమైన మేరకు మాత్రమే వాడాలని రైతులకు సూచించారు. అక్కడి వరి సాగుపై ఆయన ఆరా తీయగా 125 రోజులు పంట కాలపరిమితి కలిగిన ఎంపియు 1121 రుక వరి వంగడాన్ని ఎంపిక చేసుకున్నామని రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్బీకే, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రాష్ట్ర అభివృద్ధికి నాంది : మంత్రి గుమ్మనూరు జయరాం

అమరావతి: డిసెంబర్ 25: అభివృద్ధి, సంక్షేమ పథకాలు అందించడంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తుందని రాష్ట్ర కార్మిక ఉపాధి కల్పన శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం తెలిపారు. ఈ సందర్భంగా నియోజకవర్గ పరిధిలోని హోలగుంద మండలం సులువాయి గ్రామం నందు పాఠశాలలో నాడు నేడు ద్వారా దాదాపు రెండు కోట్లతో 13 గదులు నిర్మాణానికి భూమి పూజ చేశారు. అనంతరం హోలగుంద ఆర్బికే మూడును సర్పంచ్ తనయుడు పంపపతి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులతో సమావేశంలో మాట్లాడుతూ.. సచివాలయం వ్యవస్థ ప్రారంభంన నుండి ఇప్పటివరకు దాదాపు 20 కోట్లు అందజేసినట్లు తెలిపారు. నవరత్నాల పథకాల ద్వారా సంక్షేమ పథకాలను పార్టీలకు అతీతంగా, కులమతాలకు అతీతంగా అందజేస్తున్నట్లు తెలిపారు. అనంతరం సచివాలయం మూడు నందు గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తాలూకా ఇన్చార్జి నారాయణస్వామి, నాయకులు ప్రభుత్వ అధికారులు , పోలీస్ సిబ్బంది, తదితర ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

సీఎం కేసీఆర్‌కు ప్రభువు ఆశీర్వాదం ఉండాలి : మంత్రి సత్యవతి రాథోడ్

మెదక్, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి):అనుక్షణం నిరుపేదలు, రైతుల కోసం శ్రమించే ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ప్రభువు ఆశీర్వాదం ఎల్లప్పుడూ ఉండాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ ప్రార్థించారు. ఆదివారం క్రిస్మస్ సందర్భంగా మెదక్ చర్చిలో జరిగిన వేడుకల్లో ఆమె పాల్గొన్నారు. జాతీయస్థాయిలో విస్తరించిన బీఆర్ఎస్‌కు ప్రభువు దీవెనలతో పాటు క్రైస్తవుల అండదండలు ఎల్లప్పుడూ ఉండాలని ఆమె ఆకాంక్షించారు.

తెలంగాణలోని అన్ని మతాలను సమానంగా గౌరవించడంతో పాటు పండుగల రోజున దుస్తులు, విందులు అందజేస్తున్న ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ అని అన్నారు. ఆమె వెంట ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి , బీఆర్ఎస్ నాయకులున్నారు.

కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీ పోటి

బెంగళూరు డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్):: కర్ణాటకకు చెందిన మైనింగ్ వ్యాపారి గాలి జనార్దన్‌రెడ్డి అధికార బీజేపీకి షాక్ ఇచ్చారు. కాషాయ పార్టీకి గుడ్‌బై చెప్పిన ఆయన సొంత పార్టీని స్థాపించారు. రాబోయే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో సొంత పార్టీ 'కల్యాణ రాజ్య ప్రగతి పక్ష' పార్టీని ఆదివారం ప్రకటించారు. అసెంబ్లీ ఎన్నికల్లో గంగావతి నియోజకవర్గం నుంచి పోటీ చేయనున్నట్లు ప్రకటించారు. అక్రమ మైనింగ్ ఆరోపణలపై గాలి జనార్దన్ రెడ్డి జైలు జీవితం అనుభవించారు. ఆ తర్వాత బీజేపీ నేతలతో విభేదాలు ఉన్నట్లు వార్తలు వచ్చాయి.ఆయన 2015 నుంచి బెయిల్‌పై ఉన్నారు. బెయిల్ ఇచ్చే సమయంలో గాలి జనార్దన్‌రెడ్డికి సుప్రీం కోర్టు కొన్ని ఆంక్షలు విధించింది. పాస్‌పోర్టులను అప్పగించాలని, తమ అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని ఆదేశించింది. ఇదిలా ఉండగా ఇప్పటికే పలు కేసులు, వివాదాలతో ఉక్కిరిబిక్కిరవుతున్న జనార్దన్ రెడ్డి పార్టీని స్థాపించడంతో కర్ణాటకలో సంచలనంగా మారింది. పార్టీని ప్రకటించిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడారు. తన జీవితంలో రాజకీయంగా మరో ఎపిసోడ్ ప్రారంభమైందని, కల్యాణ కర్ణాటక ప్రాంత ప్రజలకు సేవ చేసేందుకే తాను ఇక్కడ ఉన్నట్టు చెప్పారు.రాజకీయ పార్టీలు తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రజలను విడగొట్టి లబ్ధి పొందాలనుకుంటే ఇక్కడ కుదరదన్న ఆయన.. కర్ణాటక ప్రజలు ఎప్పుడూ ఐక్యంగా ఉన్నారని, ఉంటారన్నారు. ఈ సందర్భంగా బీజేపీకి చెందిన మంత్రి శ్రీరాములుతో విభేదాలున్నట్లుగా వస్తున్న వార్తలపైనా స్పందించారు. కాషాయ పార్టీలో ఎవరితోనూ తనకు విభేదాలు లేవని, శ్రీరాములు తన బాల్య స్నేహితుడని, అతనితో సంబంధాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

2,000 పైగా వైద్యుల పోస్టుల ఖాళీలను మరియు టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టులతో సహా 6,400 ఖాళీలను భర్తీ చేయాలని ఈ ఎస్ ఐ సి యోచిస్తోంది: కేంద్ర మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:కేంద్ర కార్మిక, ఉపాధి, అటవీ, పర్యావరణం మరియు వాతావరణ మార్పుల మంత్రి శ్రీ భూపేందర్ యాదవ్ మాట్లాడుతూ ఉద్యోగుల స్టేట్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ (ఇఎస్ఐ) 6,400 ఖాళీలను భర్తీ చేయడానికి యోచిస్తోందని, ఇందులో 2,000 కంటే ఎక్కువ డాక్టర్లు మరియు టీచింగ్ ఫ్యాకల్టీ పోస్టులు ఉన్నాయి. ఈ ఎస్ ఐ సి పారామెడికల్ ఉద్యోగాల కోసం కార్మికులకు నైపుణ్య-ఆధారిత శిక్షణా కార్యక్రమాన్ని అందించడానికి కూడా కృషి చేస్తోంది మరియు 10 విభాగాలలో సర్టిఫికేట్ కోర్సులను ప్రారంభించింది.

ఈరోజు చెన్నైలోని కెకె నగర్‌లోని ఇఎస్ఐసి మెడికల్ కాలేజ్ అండ్ హాస్పిటల్‌లో రెండవ గ్రాడ్యుయేషన్ దినోత్సవ సందర్భంగా ముఖ్యోపన్యాసం చేస్తూ కేంద్ర మంత్రి , 'నిర్మాన్ సే శక్తి' పథకం కింద సౌకర్యాల ఆధునీకరణ అనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యంలో భాగంగా, మేము దేశవ్యాప్తంగా 23 కొత్త 100 పడకల ఆసుపత్రులను ఏర్పాటు చేసింది, అన్నారు.

"మేము 60కి పైగా డిస్పెన్సరీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము, ఇది వారి నివాసాల పరిసరాల్లో బీమా చేయబడిన కార్మికులు మరియు వారిపై ఆధారపడిన వారికి నాణ్యమైన వైద్య సంరక్షణ సేవలను అందజేసేలా చేస్తుంది. కేంద్ర ప్రభుత్వం మా సేవలు విస్తృత జనాభాకు అందుబాటులో ఉండేలా చూస్తోంది. మన దేశ కార్మికులు వైద్య సేవలను సులువుగా పొందేందుకు మౌలిక సదుపాయాలను సృష్టించడంపై మేము దృష్టి సారించాము మరియు ఈ ఎస్ ఐ సి దానిలో ముఖ్య పాత్ర పోషించింది. ఈ ఈ ఎస్ ఐ సి మెడికల్ కాలేజీ ఈ సంవత్సరం జనవరి నుండి రోజువారీ సగటు అవుట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ 2,153 సెన్సస్ తో 5,76,329 మంది లబ్ధిదారులకు అవుట్ పేషెంట్ డిపార్ట్‌మెంట్ (ఓఖఆ) సేవను అందించింది. ఈ రోజు, మేము ఈ ఎస్ ఐ సి కింద దేశవ్యాప్త కవరేజీ కోసం పని చేస్తున్నాము. నిరంతరం మరిన్ని మౌలిక సదుపాయాలు మరియు సామర్థ్యాలను సృష్టిస్తున్నాము. మేము భారతదేశంలోని మూడు నగరాల్లోని ఈ ఎస్ ఐ సి ఆసుపత్రులలో క్యాథ్ ల్యాబ్‌ను ప్రవేశపెట్టాము" అని శ్రీ భూపేందర్ యాదవ్ జోడించారు.

"ప్రజలలో నివారణ ఆరోగ్య సంరక్షణ పద్ధతులను ప్రోత్సహించడంలో భాగంగా, ఈ ఎస్ ఐ సి విభాగం 15 పారిశ్రామిక క్లస్టర్‌లకు వైద్య ఆరోగ్య పరీక్షలను ప్రారంభించింది- ఇది మా నూతన విధానంలో గణనీయమైన మార్పును తెలియజేస్తుంది", కార్మికులు ఆసుపత్రులను సందర్శించటం కాదని ఈ ఎస్ ఐ సి ఇప్పుడు కార్మికులకు వారి పని ప్రదేశాలకే చేరువై సేవలందిస్తోంది అని ఆయన అన్నారు.

మన ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ మార్గ నిర్దేశం లో, మేము వృత్తిపరమైన వ్యాధులను లక్ష్యంగా చేసుకున్నాము. ముఖ్యంగా మహిళా బీడీ, ఇటుక బట్టీ కార్మికులకు వృత్తి ఆధారిత ఆరోగ్య పరీక్షలు, ఫాలో-అప్‌లు క్రమం తప్పకుండా జరుగుతున్నాయి. అంతేకాకుండా, వారి ఆరోగ్య సమస్యలకు నివారణ మరియు నివారణ పరిష్కారాలను కూడా పరిశోధిస్తున్నారు" అని కేంద్ర మంత్రి సూచించారు.

"అంత్యోదయ మా అన్ని సేవలను నిర్వచించే స్ఫూర్తి సూత్రంగా మిగిలిపోయింది. ప్రధానమంత్రి శ్రీ మోదీ 'స్వస్థ సే సమృద్ధి' నినాద స్ఫూర్తి ని కొనసాగిస్తూ, ఎవరినీ వదిలిపెట్టకుండా అందరికీ ఆరోగ్యాన్ని సాధించడానికి మనం కట్టుబడి ఉన్నాము. మనం సాంకేతికత, ఆవిష్కరణలు మరియు సమాచార యుగంలో జీవిస్తున్నాము. కానీ మనం నూతనత్వానికి అనుగుణంగా మరియు పరిణామం చెందడం కొనసాగిస్తున్నప్పుడు, మనం కూడా మన పునాదుల మూలాల్లో స్థిరంగా ఉండాలి. మన వారసత్వం మరియు సంస్కృతి మనం చిరకాలం లో రూపుదిద్దాయి. వారసత్వంగా వచ్చిన జ్ఞానం అన్ని అభ్యాసాలకు పునాదిని ఏర్పరుస్తుంది మరియు అది మన గుర్తింపుకు ఆధారం. మానవాళి శ్రేయస్సు కోసం చేసే సేవే పుణ్యం పొందేందుకు ఉత్తమ సాధనమని ఈ సంస్కృతియే మనకు నేర్పింది. "ఎవరైతే ఇతరుల సేవలో దేహాన్ని అంకితం చేసుకుంటారో వారు ధన్యులు" అని స్వామి వివేకానంద సరిగ్గానే చెప్పారు.

ఈ ఎస్ ఐ సి ఆదర్శ సూత్రాలు ఈ మార్గాల్లో చాలా ఉన్నాయి. ఈ ఎస్ ఐ సి మన దేశప్రజలకు అత్యుత్తమ సౌకర్యాలు మరియు సాంకేతికతను అందించడమే కాకుండా ప్రకాశవంతమైన వికాస మనస్సులను పెంపొందించడంలో మరియు సమర్థులైన యువ వైద్యులకు మద్దతు ఇవ్వడంలో సమగ్ర పాత్ర పోషించింది. మీరు అట్టడుగువర్గాల ప్రయోజనాల కోసం పూర్తిగా కట్టుబడి ఉన్న ఒక శక్తివంతమైన సంస్థలో భాగం మరియు మన జాతికి సమాజానికి అపారమైన సహకారాన్ని అందించగల వ్యక్తిగా ఉన్నారు. మీరు వారికి అత్యుత్తమ సేవలను అందించడం ద్వారా మంచి నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను పొందలేని వారి సేవలో అవిశ్రాంతంగా పనిచేసే సంస్థ నుండి వచ్చారు. మీరు దాతృత్వ చర్యగా కాకుండా, మన శ్రమ యోగులకు, మన దేశ నిర్మాతలకు కృతజ్ఞతా రూపంగా సేవ చేస్తారు.

మీరు ఈ సంస్థ యొక్క విద్యార్థిగా గ్రాడ్యుయేట్ అయినప్పుడు, ఈ ఎస్ ఐ సి యొక్క ప్రధానమైన ఈ ఆదర్శాలను మీరందరూ గ్రహించాలని నేను కోరుకుంటున్నాను. మీరు ఇప్పుడు కొత్త వైద్యుల బ్యాచ్‌గా ఉన్నారు, ఒకరి శ్రేయస్సును నేరుగా ప్రభావితం చేసే నిర్ణయాలు తీసుకునే కష్టమైన పనులను చేపట్టడానికి సిద్ధంగా ఉన్నారు. ఈ డిగ్రీ మీ వృత్తిని నిర్వచించడమే కాకుండా మన సువిశాల సమాజానికి సేవ చేసే మిమ్మల్ని విశిష్టమైన మరియు విలువైన వ్యక్తిగా నిర్వచిస్తుంది.కార్మిక మరియు ఉపాధి శాఖ, భారత ప్రభుత్వ అదనపు కార్యదర్శి డీజీ ఈఎస్ఐ డాక్టర్ రాజేంద్ర కుమార్, డీన్ డాక్టర్ కాళిదాస్ చవాన్ కూడా పాల్గొన్నారు.

భారతదేశంలోని సిమెన్స్‌కు 9000 హెచ్‌పీ ఎలక్ట్రిక్ ఫ్రైట్ లోకోమోటివ్‌ల తయారీ మరియు నిర్వహణకు రైల్వే లెటర్ ఆఫ్ అవార్డును జారీ చేసిన భారతీయ రైల్వే

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:సీమెన్స్ ఇండియాకు 9000 హెచ్‌పీ ఎలక్ట్రిక్ ఫ్రైట్ లోకోమోటివ్‌ల తయారీ మరియు నిర్వహణకు భారతీయ రైల్వే లెటర్ ఆఫ్ అవార్డ్ (ఎల్ఒఏ)ని జారీ చేసింది. దాహోద్‌లోని రైల్వే ఫ్యాక్టరీ 11 సంవత్సరాల వ్యవధిలో 1200 హై హార్స్ పవర్ (9000 హెచ్‌పి) ఎలక్ట్రిక్ లోకోమోటివ్‌లను తయారు చేస్తుంది. ఇది 1200 లోకోమోటివ్‌ల తయారీ మరియు 35 సంవత్సరాల పాటు ఈ లోకోమోటివ్‌ల నిర్వహణను కలిగి ఉంటుంది. పన్నులు మరియు ధర వైవిధ్యం మినహా ఒప్పందం యొక్క అంచనా విలువ సుమారు రూ.26000 కోట్లు (సుమారు 3.2 బిలియన్ల అమెరికన్ డాలర్లు).

సీమెన్స్ ఇండియాతో ఒప్పందం ఎల్ఒఏ జారీ చేసిన 30 రోజులలోపు సంతకం చేయబడుతుంది. రాబోయే రెండేళ్లలో ప్రోటో టైప్ లోకోమోటివ్‌లను డెలివరీ చేయనున్నారు. రెండు సంవత్సరాల వ్యవధిలో ఈ లోకోమోటివ్‌ల తయారీ కోసం దాహోద్ యూనిట్ పూర్తిగా నిర్మించబడుతుంది. సాంకేతిక భాగస్వామిగా ఎంపికైన సిమెన్స్, దహోద్‌లో ఈ లోకోమోటివ్‌లను తయారు చేస్తుంది. రైల్వే సిబ్బందిని ఉపయోగించి విశాఖపట్నం, రాయ్‌పూర్, ఖరగ్‌పూర్, పూణేల్లోని నాలుగు మెయింటెనెన్స్ డిపోలలో ఈ లోకోమోటివ్‌లను 35 సంవత్సరాల పాటు నిర్వహిస్తుంది.

ఈ తయారీలో పూర్తి స్వదేశీకరణను నిర్ధారిస్తారు. ఇది అనుబంధ తయారీ యూనిట్ల అభివృద్ధికి దారి తీస్తుంది. ఇది నిజమైన 'మేక్ ఇన్ ఇండియా' చొరవ. ఈ ప్రాజెక్ట్ దాహోద్ ప్రాంతం అభివృద్ధికి దారి తీస్తుంది. అలాగే మరింత ఉపాధిని సృష్టిస్తుంది.

ఈ హై హార్స్ పవర్ (9000 హెచ్‌పి) లోకోమోటివ్‌లు భవిష్యత్తులో భారతీయ రైల్వేలో సరుకు రవాణా కార్యకలాపాలకు ఉపయోగపడతాయి. ఈ లోకోమోటివ్‌లు ప్రధానంగా వెస్ట్రన్ డిఎఫ్‌సిలో మరియు రైల్వేలోని గ్రేడెడ్ సెక్షన్‌లలో 200 గ్రేడియంట్‌లో 75 కిమీ వేగంతో 4500 టన్నుల డబుల్ స్టాక్ కాన్ఫిగరేషన్‌లో కంటైనర్ ఫ్రైట్ రైళ్లను లాగడానికి ప్లాన్ చేయబడ్డాయి. అలాంటి రైళ్లు ప్రస్తుతం ఉన్న 20-25 కి.మీ సగటు వేగాన్ని గంటకు 50-60 కిమీకి పెంచుతాయి. తద్వారా ఇది లైన్ సామర్థ్యాన్ని కూడా పెంచుతుంది. అత్యాధునిక ఐజీబీటీ ఆధారిత ప్రొపల్షన్ టెక్నాలజీతో కూడిన ఈ లోకోమోటివ్‌లు..రీజెనరేటివ్ బ్రేకింగ్ టెక్నాలజీ కారణంగా ఇంధన వినియోగంలో పొదుపును అందిస్తాయి.

ఎగుమతి మార్కెట్ కోసం స్టాండర్డ్ గేజ్ లోకోమోటివ్‌లను తయారు చేసి సరఫరా చేసే నిబంధన ఉంది.సాంకేతిక భాగస్వామి పర్యవేక్షణలో రైల్వే సిబ్బందిని ఉపయోగించుకుని ఈ లోకోమోటివ్‌లను తయారు చేయడానికి మరియు నిర్వహించడానికి భారతీయ రైల్వే సాంకేతిక భాగస్వామిగా సిమెన్స్ ఇండియాను న్యాయమైన, పారదర్శక మరియు పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేసింది.

సాంకేతిక భాగస్వామి న్యాయమైన, పారదర్శకమైన మరియు పోటీ బిడ్డింగ్ ప్రక్రియ ద్వారా ఎంపిక చేయబడింది. సాంకేతిక భాగస్వామి దహోద్‌లోని రైల్వే సిబ్బందికి 9000 హెచ్‌పి లోకోమోటివ్‌ల తయారీకి మరియు విశాఖపట్నం, రాయ్‌పూర్, ఖరగ్‌పూర్ మరియు పూణేలోని నాలుగు డిపోలలో 35 సంవత్సరాల డిజైన్ జీవితంలో లోకోమోటివ్‌ల నిర్వహణ కోసం శిక్షణను అందిస్తుంది. ఈ 1200 లోకోమోటివ్‌లు 11 సంవత్సరాలలో తయారు చేయబడతాయి. సాంకేతిక భాగస్వామి 95% లభ్యతను మరియు లోకోమోటివ్‌ల 1,50,000 కిమీల ఇబ్బంది లేని ఆపరేషన్‌ను హామీ ఇవ్వబడిన కీ పనితీరు సూచికలుగా (కెపిఐలు) ఏదైనా తప్పు జరగడానికి ముందు నిర్ధారిస్తారు.

మొత్తం వేలం ప్రక్రియ న్యాయమైన, పారదర్శకంగా మరియు పోటీ పద్ధతిలో నిర్వహించబడింది మరియు ఎలక్ట్రానిక్ బిడ్డింగ్ ద్వారా రికార్డు సమయంలో చేపట్టబడింది. తగిన సాంకేతిక భాగస్వామి ఎంపిక కోసం సాంకేతిక మరియు ఆర్థిక బిడ్‌లను పొందేందుకు ఒకే దశ రెండు ప్యాకెట్ బిడ్డింగ్ ప్రక్రియను నిర్వహించాలని రైల్వే మంత్రిత్వ శాఖ నిర్ణయించింది. సాంకేతిక భాగస్వామి ఎంపిక కోసం బిడ్‌ను ఆహ్వానిస్తూ 20 ఏప్రిల్ 2022న నోటీసు జారీ చేయబడింది. 6 డిసెంబర్ 2022న ఫైనాన్షియల్ బిడ్‌లు తెరవబడ్డాయి. బిడ్‌ల వివరణాత్మక మూల్యాంకనం తర్వాత రైల్వే మంత్రిత్వ శాఖ భారతదేశంలోని సీమెన్స్ లిమిటెడ్‌ని ఎంపిక చేసిన సాంకేతిక భాగస్వామిగా ప్రకటించింది.

ఇస్కాన్ టెంపుల్‌ను దర్శించుకున్న.. మంత్రి మల్లారెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 25:మండలంలోని దబిల్ పూర్ గ్రామ సమీపంలో గల ఇస్కాన్ టెంపుల్ ను రాష్ట్ర కార్మిక ఉపాధి హామీ శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆదివారం ఆలయ నిర్వాహకులు మంత్రి మల్లారెడ్డికి ప్రత్యేక స్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు.అనంతరం శ్రీ మహా సుదర్శన నరసింహ హోమంలో మంత్రి మల్లారెడ్డి పాల్గొని పూజలు చేపట్టారు.ఆలయంలో పూజలు నిర్వహించిన తర్వాత మంత్రి ఆలయం ముందు ఖాళీ ప్రదేశంలో మొక్కలు నాటి నీళ్లు పోశారు.

ఈ కార్యక్రమంలో దబిల్ పూర్ గ్రామ సర్పంచ్ వీర్లపల్లి గీత భాగ్యరెడ్డి.ఎంపీపీ వీర్లపల్లి రజిత రాజ మల్లారెడ్డి.జెడ్పిటిసి అమ్మగారి శైలజ విజయేందర్ రెడ్డి.రాష్ట్ర సర్పంచ్ ల ఫోరం ఉపాధ్యక్షులు శ్రీరంగవరం గ్రామ సర్పంచ్ అమ్మగారి విజేందర్ రెడ్డి.మేడ్చల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బాసురాది భాస్కర్ యాదవ్.

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి.వీర్లపల్లి రాజ మల్లారెడ్డి. వీర్లపల్లి భాగ్యరెడ్డి.తలారి అశోక్ ముదిరాజ్.మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు చీర్ల దయానంద్ యాదవ్ నాయకులు మెరుగు మోహన్ రెడ్డి.బత్తుల మధుకర్ యాదవ్.రామోదర్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

జనవరి26 నుండి జూన్2 వరకు.. రేవంత్ రెడ్డి పాదయాత్ర

హైదరాబాద్, డిసెంబర్ 25:కాంగ్రెస్ టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి పాదయాత్ర చేపట్టనున్నారని మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి తెలిపారు. జనవరి 26వ తేదీ నుండి జూన్ రెండవ తేదీ వరకు ఈ పాదయాత్ర కొనసాగనుందని చెప్పారు. కాగా ఈ పాదయాత్రలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. పార్టీలో విభేదాలు ఏమీ లేవని.. అందరం కలిసికట్టుగానే ఉన్నామని స్పష్టం చేశారు.

కాంగ్రెస్ పార్టీ ఒక ఫ్యామిలీ లాంటిదని.. ఎలాంటి సంక్షోభం లేదన్నారు. పార్టీ నిర్ణయానికి విరుద్ధంగా ఎవరైనా పని చేస్తే ఎంతటి వారైనా చర్యలు తప్పవన్నారు. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలోని బిజెపి పార్టీలు తమ స్వార్థం కోసం ప్రజలను ఇబ్బందులు పెడుతున్నారని మండిపడ్డారు. బిజెపి ప్రభుత్వం రైతుల ప్రభుత్వం కాదని.. పెట్టుబడిదారుల ప్రభుత్వమన్నారు సుదర్శన్ రెడ్డి. రాష్ట్ర ప్రభుత్వం దళితులకు మూడు ఎకరాల భూమి, డబల్ బెడ్ రూమ్ ఇండ్లు, దళిత బంధు, నిరుద్యోగ భృతి ఇలా ఎన్నో హామీలు ఇచ్చి మోసం చేసిందని మండిపడ్డారు.

గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం.. గుర్రంపై ప్రయాణించిన ఎమ్మెల్యే

అమరావతి: డిసెంబర్ 25:గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం కోసం ఓ ఎమ్మెల్యే ఏకంగా గుర్రంపై ప్రయాణించడం విశేషం.

అనకాపల్లి జిల్లా చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ తన నియోజకవర్గంలోని ఏజెన్సీ ఏరియాలలో రోడ్డు మార్గం లేకపోవడంతో నాలుగు కిలోమీటర్ల మేర గుర్రంపై తిరుగుతూ ప్రజల సమస్యలను తెలుసుకున్నారు. రోలుగుంట మండలం శివారు ఏజెన్సీ ఆర్ల పంచాయతీకి చెందిన లోసంగి పీతురు గడ్డ, పెద్ద గరువు, గుర్రాల బైల, గడప పాలెం గ్రామాలలో గడపగడపకు కార్యక్రమంలో గుర్రంపై పాల్గొన్నారు. అక్కడ ప్రజలు రోడ్డు నిర్మాణం చేపట్టాలని కోరారు. దీంతో ఎమ్మెల్యే వారికి త్వరలో కొండపై కూడా రోడ్డు నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు.

నమూనా ఉపగ్రహాన్ని కక్ష్యలోకి ప్రవేశపెట్టిన చైనా స్పేస్ సెంటర్



న్యూఢిల్లీ, డిసెంబర్ 25: చైనాకు చెందిన అంతరిక్ష ప్రయోగ సంస్థ చిన్న నమూనా ఉపగ్రహాన్ని పరీక్ష నిమిత్తం కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. కొత్తగా నిర్మించిన తియంగాంగ్ అంతరిక్ష కేంద్రంలోని తియాంజో 5 కార్గో షిప్ నుంచి ఈ ప్రయోగాన్ని చేపట్టింది. తియాంజో 5ను నవంబర్ 12 ప్రయోగించారు. 12 కిలోల బరువు ఉన్న ఈ ఉపగ్రహం పేరు మకావో స్టూడెంట్ సైన్స్ శాటిలైట్. దీనిని 1 డిసెంబర్ 17న రాత్రి 9:30 గంటలకు కక్ష్యలోకి విడుదల చేశారు. ఆప్టికల్ కెమెరా, రేడియో పేలోడ్స్‌ను ఈ ఉపగ్రహం మోసుకెళ్లింది.

మకావులోని విద్యార్థులు భూమి చిత్రాలు, రేడియో కమ్యూనికేషన్ గురించి మరింతగా నేర్చుకునేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. ఫొటోలు ఎలా తీయాలి? అని స్టూడెంట్స్‌కు సూచనలు ఇస్తుంది. అంతరిక్ష రంగానికి చెందిన ఇతర విషయాలు తెలుసుకోవడంలోనూ ఈ ఉపగ్రహం సాయపడనుందని చైనాకు చెందిన వార్తా పత్రిక తెలిపింది. తియంగాంగ్ అంతరిక్ష కేంద్రం నుంచి భవిష్యత్తులో మరిన్ని ఉపగ్రహాలు పంపిస్తామని, అంతరిక్షంలో మరిన్ని ప్రయోగాలకు వేదికగా నిలుస్తామని అధికారులు తెలిపారు.

బీజేపీ కుట్రలను బయటపెట్టినందుకే తనకు ఈడీ నోటీసులు జారీ

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్); : బీజేపీ కుట్రలను బయటపెట్టినందుకే తనకు ఈడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణభవన్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ జాతీయ నాయకులు నోటీసులు వెళ్లడంతో తనను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని, టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారడాన్ని భరించలేక తమపై దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రయోగిస్తోందని విమర్శించారు. ఈడీ ద్వారా నోటీసు పంపి.. అందులో ఏ కేసు గురించి అడుగలేదని, వ్యక్తిగత సమాచారం, ఆస్తులకు సంబంధించి వివరాలు అడిగారని తెలిపారు. మొదటి రోజు ఆరు గంటలు విచారించారని, ఏ కేసు విషయంలో విచారిస్తున్నారో చెప్పలేదని, ఎలక్షన్ అఫిడవిట్ గురించి సమాచారం అడిగారని చెప్పారు. రెండో రోజు ఎమ్మెల్యేల కొనుగోలు గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని చెప్పారు. కేసుకు సంబంధంలేని అభిషేక్‌ను విచారించారని, పొంతన లేని వివరాలను అడిగారని ఆరోపించారు.

రామారావుని పరామర్శించిన నేతలు

ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు కొణిజర్ల మండల మాజీ రైతు సమన్వయ సమితి కన్వీనర్ దొడ్డపనేని రామారావు అనారోగ్యంతో బాధపడుతున్న విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్లి త్వరగా కోలుకోవాలని పరామర్శించిన ఎంపీపీ గోసు మధు, కొణిజర్ల మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పరికపల్లి శ్రీనివాసరావు, తనికెళ్ల ఎంపీటీసీ గుండ్ల కోటేశ్వరరావు, టిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు రాయల పుల్లయ్య, పొట్లపల్లి శేషగిరిరావు, చల్లగుండ్ల సురేష్, ఏలూరి శ్రీనివాసరావు, తదితరులు ఉన్నారు.

ఆహ్వానం
పాపినేని పుస్తకాల పరిచయ సభ

అధ్యక్షులు
మోదుగుల రవికృష్ణ
ప్రముఖ సాహిత్య పరిశోధకులు
ముఖ్యఅతిథి
డొక్కా మాణిక్యవరప్రసాద్
శాసనమండలి సభ్యులు
లోయలూ శిఖరాలూ పరిచయం
ఎమ్వీ రామిరెడ్డి
ప్రముఖ కవి, కథకుడు
సరళరేఖలు పరిచయం
ఉమ

రిలయన్స్‌కు భారీ నష్టం.. టాప్-10 స్టాక్స్ రూ.1.68 లక్షల కోట్లు లాస్..!

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: గతవారం ట్రేడింగ్‌లో దేశీయస్టాక్ మార్కెట్లలో టాప్-10 సంస్థల మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.1,68,552.42 కోట్ల మేరకు నష్టపోయాయి. వాటిల్లో మార్కెట్ లీడర్ రిలయన్స్ భారీగా నష్టపోయింది. బీఎస్ఈ ఇండెక్స్ సెన్సెక్స్ 1492.52 పాయింట్లు (2.43 శాతం) నష్టపోయింది. చైనాతోపాటు పలు దేశాల్లో కొవిడ్-19 కేసులు పెరిగిపోవడం, అమెరికా ఫెడ్ రిజర్వ్ వైఖరి నేపథ్యంలో దేశీయ స్టాక్స్ నష్టపోయాయి.

రిలయన్స్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.42,994.44 కోట్లు పతనమై రూ.16,92,411.37 కోట్ల వద్ద స్థిర పడింది. స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) ఎం-క్యాప్ రూ.26,193.74 కోట్ల నష్టంతో రూ.5,12,228.09 కోట్లతో ముగిసింది. హెచ్డీఎఫ్సీ బ్యాంక్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.22,755.96 కోట్ల పతనంతో రూ.8,90,970.33 కోట్ల వద్ద నిలిచింది.

భారతీయ జీవిత బీమా సంస్థ (ఎల్ఐసీ) మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.18,690.03 కోట్ల నష్టంతో రూ.4,16,848.97 కోట్లతో సరిపెట్టుకుంది. ఐసీఐసీఐ బ్యాంక్ ఎం-క్యాప్ రూ.16,014.14 కోట్లు పతనమై రూ.6,13,366.40 కోట్ల వద్ద నిలిచింది. హిందూస్థాన్ యూనీలివర్ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.11,877.18 కోట్లు కోల్పోయి రూ.6,15,557.67 కోట్ల వద్ద స్థిర పడింది.

ఇన్ఫోసిస్ ఎం-క్యాప్ రూ.10,436.04 కోట్లు నష్టపోయి రూ.6,30,181.15 కోట్ల వద్ద నిలిచింది. హెచ్డీఎఫ్సీ మార్కెట్ క్యాపిటలైజేషన్ రూ.8,181.86 కోట్లు కోల్పోయి రూ.4,78,278.62 కోట్లకు చేరుకున్నది. భారతీ ఎయిర్‌టెల్ ఎం-క్యాప్ రూ.7,457.25 కోట్ల నష్టంతో రూ.4,49,868.21 కోట్ల వద్ద స్థిర పడింది. టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ (టీసీఎస్) ఎం-క్యాప్ రూ.3,951.78 కోట్లు పతనమై రూ.11,80,885.65 కోట్లతో ముగిసింది.

గతవారం ట్రేడింగ్ ముగిసిన తర్వాత టాప్-10 సంస్థల్లో రిలయన్స్ మొదటి స్థానంలో కొనసాగుతున్నది. తర్వాతి స్థానాల్లో టీసీఎస్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, ఇన్ఫోసిస్, హిందూస్థాన్ యూనీలివర్, ఐసీఐసీఐ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ), హెచ్డీఎఫ్సీ, భారతీ ఎయిర్‌టెల్, ఎల్ఐసీ నిలిచాయి.

కానిస్టేబుల్ సునీల్‌కి ఘన నివాళులు

ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): హైదరాబాద్ బందోబస్తు విధులలో ఇటీవలే అనారోగ్యానికి గురై యశోద హాస్పిటల్ లో చికిత్స పొందుతూ...మృతి చెందిన ఏర్రుపాలెం పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తున్న కానిస్టేబుల్ వి. సునీల్ బౌతికాయాన్ని పోలీస్ అధికారులు, ఖమ్మం జిల్లా పోలీసు అసోసియేషన్ సందర్శించి శ్రద్ధాంజలి ఘటించారు. ఖమ్మం నగరంలో తన నివాసంలో భౌతిక ఖాయాన్ని సందర్శించిన పలువురు పోలీస్ సిబ్బంది పుష్పాలను ఉంచి నివాళులు అర్పించారు. ఏర్రుపాలెం ఎస్సై సురేష్ తో పాటు పోలీస్ అసోసియేషన్ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ వేంకటేశ్వర్లు, జాయింట్ సెక్రటరీ జానీమియా, మోహన్ రావు, కుటుంబ సభ్యులను కలిసి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. బాధిత కుటుంబ సభ్యులకు సహాయ సహకారం అందిస్తామని తెలిపారు.

తాగుబోతులకు పిల్లనివ్వకండి.. తల్లిదండ్రులకు కేంద్ర మంత్రి ఉద్బోధ

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: మద్యం కారణంగా తమ కుటుంబం ఎంతో నష్టపోయిందని, మా మాదిరిగా మీరు కూడా కడుపుక్షోభ అనుభవించొద్దని చెప్తున్నాడు కేంద్ర మంత్రి కౌశల్ కిషోర్. ఆల్కహాల్ తాగేవాడి కన్నా ఓ రిక్షాపుల్లర్ గానీ, ఓ కూలీ గానీ మంచి పెండ్లికొడుకవుతాడని తెలిపాడు. మద్యానికి అలవాటైన కుమారుడిని పోగొట్టుకోవాల్సి వచ్చిందంటూ కంటనీరు పెట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని లంభువా అసెంబ్లీ నియోజకవర్గంలో డి-అడిక్షన్‌పై నిర్వహించిన కార్యక్రమానికి కేంద్ర గృహనిర్మాణ, పట్టణ వ్యవహారాల శాఖ మంత్రి కౌశల్ కిషోర్ హాజరై ప్రసంగించారు.

నేను ఎంపీగా, నా భార్య ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు మా కుమారుడు ఆకాష్ కిషోర్ మద్యానికి బానిసగా మారాడు. చెడు స్నేహితంతో మద్యం తాగడం అలవాటైంది. డి-అడిక్షన్ సెంటర్‌లో చేర్పించాం. చెడు అలవాటు మానేస్తానని చెప్పి 6 నెలలకే పెండ్లి చేసుకున్నాడు. అయినా మళ్లీ మద్యం తాగడం మొదలుపెట్టాడు. అది చివరకు తన మరణానికి దారితీసింది. రెండేండ్ల క్రితం ఆకాష్ కిషోర్ చనిపోయే నాటికి అతడి కుమారుడు రెండేండ్ల వయసు వాడు. కట్టుకున్న భార్యను అనాథగా వదిలి వెళ్లిపోయాడు. పిల్లాడు తండ్రిలేని అనాథ అయ్యాడు. ఇప్పుడు వారు నిత్యం క్షోభ అనుభవిస్తున్నారు'.. అని తన వ్యక్తిగత అనుభవాన్ని సమావేశంలో వివరించి చెప్పడంతో అక్కడున్న వారంతా అవాక్కయ్యారు.

అందుకే ఆడపిల్లలున్న తల్లిదండ్రులకు ఒకటే విజ్ఞప్తి చేస్తున్నా.. తాగుబోతులకు మీ అమ్మాయిని ఇచ్చి వారి గొంతు కోయకండి. వారి అందమైన జీవితాన్ని తాగుబోతుల చేతుల్లో పెట్టకండి అని వేడుకుంటున్నా అని మంత్రి కౌషల్ కిషోర్ చెప్పారు. మద్యం తీసుకునే తమ్ముళ్లారా పెండ్లి చేసుకోకండి అని కూడా సలహా ఇచ్చారు. స్వాతంత్ర్య ఉద్యమంలో బ్రిటిష్ వారితో పోరాడి 6.32 లక్షల మంది తమ ప్రాణాలను త్యాగం చేశారని, కేవలం మద్యం వ్యసనం కారణంగా ఏటా 20 లక్షల మంది మరణిస్తున్న విషయం మరిచిపోవద్దని చేతులెత్తి నమస్కరిస్తూ చెప్పారు. సిగరెట్, బీడీ, ఆల్కహాల్ బానిసలను కాపాడేందుకు ఎన్జీవోలు డి-ఎడిక్షన్ కేంద్రాలను నడపాలని కోరారు.

రైలు కిందపడి ప్రేమ జంట ఆత్మహత్య

అమరావతి: డిసెంబర్ 25:ఇంట్లో పెద్దలు ప్రేమ నిరాకరించారని ప్రేమ జంట ఆత్మహత్యకు పాల్పడింది. ఈ ఘటన కర్నాటకలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. కర్నూలు జిల్లా పార్లపల్లె, కందవాతి గ్రామాలకు చెందిన ప్రేమ జంట గత కొంత కాలంగా లవ్ చేసుకుంటున్నారు. వీరి ప్రేమ వ్యవహారం వారి ఇంట్లో తెలిసింది. వీరిద్దరి మధ్య వరస కుదరదని పెద్దలు పెళ్లికి నిరాకరించారు. దీంతో ఈ ప్రేమ జంట కర్ణాటకకు వలస వెళ్లి నివాసముంటుంది. శనివారం రాత్రి వీరిద్దరూ రాయచూరు జిల్లా యాదగిరి దగ్గర రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడ్డారు.

రాజ్‌కోట్‌లోని శ్రీ స్వామినారాయణ గురుకులం 75వ అమృత మహోత్సవంలో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రసంగించిన ప్రధానమంత్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఇవాళ వీడియో కాన్ఫరెన్స్ సదుపాయం ద్వారా రాజ్‌కోట్‌లోని శ్రీ స్వామి నారాయణ్ గురుకులం 75వ అమృత మహోత్సవంలో ప్రసంగించారు. ఈ సందర్భంగా సభికులనుద్దేశించి మాట్లాడుతూ- శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ రాజ్‌కోట్ సంస్థాన్ 75 ఏళు మూర్తి చేసుకోవడంలో భాగస్వాములైన ప్రతి ఒక్కరినీ అభినందించారు. ఈ ప్రస్థానంలో శాస్త్రిజీ మహారాజ్ శ్రీ ధర్మజీవన్ దాస్ స్వామి చేసిన అవిరళ కృషిని ఆయన ప్రశంసించారు. భగవాన్ శ్రీ స్వామి నారాయణ్ నామస్మరణతోనే మనలో నవ చైతన్యం ఉప్పొంగుతుందని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు.

ప్రస్తుత అమృత కాలంలో ఈ శుభకార్యక్రమం కూడా యాదృచ్ఛికంగా కలసివచ్చిందని, ఇదొక సంతోషం కలిగించే సందర్భమని ప్రధానమంత్రి అన్నారు. చరిత్రలో ఇలాంటి యాదృచ్ఛిక సంఘటనలతోనే భారతీయ సంప్రదాయం ఉత్తేజితమైందని పేర్కొన్నారు. చరిత్రలో కర్తవ్యం, కృషి, సంస్కృతి, అంకితభావం, ఆధ్యాత్మికత, ఆధునికతల సంగమాలను ఈ సందర్భంగా ఆయన గుర్తుచేశారు. స్వాతంత్ర్యం రాగానే ప్రాచీన భారతీయ విద్యా వ్యవస్థ వైభవ పునరుద్ధరణ బాధ్యతతోపాటు విద్యను విస్మరించడంపై ప్రధాని విచారం వెలిబుచ్చారు. ఈ మేరకు మునుపటి ప్రభుత్వాలు ఎక్కడ తడబడ్డాయో అక్కడ జాతీయ సాధువులు, ఆచార్యులు ఈ సవాలును దీటుగా స్వీకరించారని ప్రధాని అన్నారు. "ఈ యాదృచ్ఛిక సంగమానికి స్వామినారాయణ్ గురుకుల్ ఒక ప్రత్యక్ష ఉదాహరణ" అని ఆయన అభివర్ణించారు. స్వాతంత్ర్య ఉద్యమ ఆదర్శాల పునాదిపై ఈ సంస్థ అభివృద్ధి చేయబడిందని గుర్తుచేశారు.

"నిజమైన జ్ఞానవ్యాప్తి అత్యంత ముఖ్యమైన కర్తవ్యం? ప్రపంచంలో జ్ఞానం, విద్య వ్యాప్తిపై భారతదేశం తననుతాను అంకితం చేసుకుంది. భారతీయ నాగరికత మూలాలకు పునాది ఈ అంకితభావమే" అని ప్రధానమంత్రి వ్యాఖ్యానించారు. గురుకుల విద్యా ప్రతిష్ఠానం రాజ్‌కోట్‌లో కేవలం ఏడుగురు విద్యార్థులతో ప్రారంభం కాగా నేడు ప్రపంచవ్యాప్తంగా 40 శాఖలను నిర్వహిస్తున్నదని పేర్కొన్నారు. ప్రపంచం నలుమూలల నుంచి వేలాది విద్యార్థులను ఈ గురుకులం ఆకర్షిస్తున్నదని ప్రధానమంత్రి తెలిపారు. గురుకులం 75 ఏళ్లనుంచీ విద్యార్థుల సమగ్ర వికాసం లక్ష్యంగా వారి మనసులో, హృదయంలో సదాలోచనలు-విలువలు నింపిందని ఆయన అన్నారు. ఆధ్యాత్మిక రంగంలో అంకితభావంగల విద్యార్థుల నుంచి ఇస్రో, బార్క్ శాస్త్రవేత్తల వరకూ గురుకుల సంప్రదాయం దేశంలోని ప్రతి రంగాన్నీ తీర్చిదిద్దిందని ఆయన అన్నారు. పేదలకు కేవలం రూపాయి రుసుముతో విద్యనందించే గురుకుల విధానం వారి విద్యాభ్యాసాన్ని సులభం చేసిందని ప్రధానమంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు.

జ్ఞాన సముపార్జనను జీవితంలో అత్యున్నత సాధనగా పరిగణించే భారతీయ సంప్రదాయాన్ని ప్రస్తావిస్తూ- ప్రపంచంలోని ఇతర దేశాలు వారి అనువంశిక పాలకులతో గుర్తింపు పొందితే, భారతదేశం గుర్తింపు గురుకులాలతో ముడిపడి ఉందని ప్రధాని స్పష్టం చేశారు. "మన గురుకులాలు శతాబ్దాలుగా సమానత్వం, సమానావకాశాలు, సంరక్షణ, సేవా భావం తదితర మానవీయ విలువలకు ప్రాతినిధ్యం వహిస్తున్నాయి" అని ఆయన చెప్పారు. నలంద, తక్షశిల గురుకులాలు భారతదేశ ప్రాచీన వైభవానికి పర్యాయపదాలని గుర్తుచేశారు. "ఆవిష్కరణ-పరిశోధన భారతీయ జీవనశైలిలో అంతర్భాగాలు. ఆత్మాన్వేషణ నుంచి పరమాత్మదాకా.. ఆయుర్వేదం నుంచి ఆధ్యాత్మికం వరకూ? సామాజిక శాస్త్రం నుంచి సౌరశాస్త్రం దాకా? గణితం నుంచి లోహవిజ్ఞానం వరకూ? సున్నా నుంచి అనంతం దాకా- ఒకటనేమిటి.. ప్రతి రంగంలోనూ పరిశోధనలు, కొత్త సిద్ధాంతాలు ఆవిష్కృతమయ్యాయి" అన్నారు. "నాటి అంధయుగంలో భారతదేశం మానవాళికి కాంతికిరణాలను ప్రసరింపజేసింది. అది ఆధునిక విజ్ఞాన ప్రపంచ ప్రస్థానానికి మార్గం సుగమం చేసింది" అని పేర్కొన్నారు. భారతీయ ప్రాచీన గురుకుల వ్యవస్థలోని లింగ సమానత్వం, సున్నితత్వాన్ని కూడా ప్రధాన మంత్రి ప్రముఖంగా ప్రస్తావించారు. 'కన్యా గురుకులం' ప్రారంభం ఇందుకు నిదర్శనమంటూ స్వామినారాయణ్ గురుకులాన్ని ప్రశంసించారు.

భారత ఉజ్వల భవిష్యత్తు రూపకల్పనలో విద్యా వ్యవస్థ, విద్యా సంస్థల పాత్ర కీలకమని ప్రధానమంత్రి నొక్కిచెప్పారు. ఆ మేరకు ప్రస్తుత స్వాతంత్ర్య అమృతకాలంలో దేశంలోని విద్యా మౌలిక సదుపాయాల విస్తరణ, ప్రతి స్థాయిలో విధానాల రూపకల్పనకు శరవేగంగా ముందుకు సాగుతున్నట్లు పేర్కొన్నారు. దేశవ్యాప్తంగా ఐఐటీలు, ఐఐఐటీలు, ఐఐఎంలు, ఎయిమ్స్ వంటి అత్యున్నత విద్యా సంస్థల సంఖ్య పెరిగిందని గుర్తుచేశారు. అలాగే 2014కు మునుపటి కాలంతో పోలిస్తే వైద్య కళాశాలల సంఖ్య 65 శాతం పెరిగినట్లు ప్రధానమంత్రి వివరించారు. కొత్త విద్యా విధానంతో దేశం భవిష్యత్తుకు అనుగుణంగా విద్యా వ్యవస్థను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కొత్త వ్యవస్థలో విద్యనభ్యసించే కొత్త తరాలు దేశానికి ఆదర్శ పౌరులుగా తయారవుతారని విశ్వాసం వ్యక్తం చేశారు.

రాబోయే 25 ఏళ్ల ప్రయాణంలో సాధువుల ప్రాముఖ్యం గురించి ప్రధాని నొక్కిచెప్పారు. "నేడు భారతదేశం సరికొత్త సంకల్పాలను నిర్దేశించుకుంటూ వాటి సాకారానికి కృషి చేస్తోంది. డిజిటల్ ఇండియా, స్వయం సమృద్ధ భారతం, స్థానికం కోసం స్వగళం, ప్రతి జిల్లాలో 75 అమృత్ సరోవరాలు, ఒకే భారతం-శ్రేష్ఠ భారతం వంటి దార్శనిక దృష్టితో ముందడుగు వేస్తోంది. ఈ సామాజిక పరివర్తన, సంఘ సంస్కరణ ప్రాజెక్టులలో అందరి కృషి కోట్లాది ప్రజా జీవితాలను ప్రభావితం చేస్తుంది" అని ప్రధాని అన్నారు. గురుకుల విద్యార్థులు కనీసం 15 రోజులు ఈశాన్య భారతంలో పర్యటించి, దేశాన్ని బలోపేతం చేసేలా ప్రజలతో మమేకం కావాలని కోరారు. అలాగే 'బేటీ బచావో', పర్యావరణ పరిరక్షణ అంశాలను కూడా ప్రస్తావించారు. 'ఒకే భారతం -శ్రేష్ఠ భారతం' నిర్మాణంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. "దేశం నిర్దేశించుకున్న సంకల్పాల సాధనవైపు పయనానికి స్వామినారాయణ్ గురుకుల విద్యా ప్రతిష్ఠానం వంటి సంస్థలు సహకరించగలవని నా దృఢ విశ్వాసం" అంటూ ప్రధాని తన ప్రసంగం ముగించారు.

రాజ్‌కోట్‌లో శ్రీ స్వామినారాయణ్ గురుకుల సంస్థాన్‌ను గురుదేవులు శాస్త్రీ మహారాజ్ శ్రీ ధర్మజీవన్ దాస్ స్వామి 1948లో ఏర్పాటు చేశారు. నేడు ఈ గురుకులానికి ప్రపంచంలో 40కిపైగా శాఖలున్నాయి. వీటిలో 25,000 మందికిపైగా చదువుతుండగా ఈ విద్యా సంస్థల్లో పాఠశాల నుంచి అండర్ గ్రాడ్యుయేట్, పోస్ట్ గ్రాడ్యుయేట్ స్థాయివరకూ విద్యనందిస్తున్నారు.

రైతులు శాసించే స్థాయిలో ఉండాలన్నదే బీఆర్ఎస్ ఉద్దేశం : మంత్రి నిరంజన్ రెడ్డి

వనపర్తి, డిసెంబర్ 25:దేశంలోని రైతులు యాచించే స్థితిలో కాకుండా శాసించే స్థాయిలో నిలిపేందుకే ముఖ్యమంత్రి కేసీఆర్ బీఆర్ఎస్‌ను ప్రకటించారని రాష్ట్ర వ్యవసాయ మంత్రి నిరంజన్ రెడ్డి అన్నారు. జిల్లాలోని శ్రీరంగాపూర్ మండలం తాటిపాముల నుంచి కాంగ్రెస్ కుచెందిన ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి కుర్మన్న, బీఎస్పీ మండల అధ్యక్షుడు గంధం స్వామిల ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు ఆదివారం మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు.

ఈ సందర్భంగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించి మాట్లాడారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్ లక్ష్యమని అన్నారు.బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతే ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక పథకాలను అమలు చేస్తున్నారని పేర్కొన్నారు. సంపద పెంచాలి .. ప్రజలకు పంచాలి అన్నది కేసీఆర్ ఆకాంక్షని తెలిపారు.దేశంలో నేరుగా లబ్దిదారుల ఖాతాలలోకి నిధులు జమచేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణయేనని వెల్లడించారు.రైతుబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ , కేసీఆర్ కిట్, ఆసరా ఫించన్లు నేరుగా లబ్దిదారుల చేతికి అందుతున్నాయని అన్నారు.అబ్ కీ బార్ .. కిసాన్ సర్కార్ నినాదంతో దేశ రాజకీయాల్లోకి అడుగుపెట్టినందున కేంద్రంలో రాబోయేది రైతు ప్రభుత్వమేనని స్పష్టం చేశారు. 60 శాతం మంది ఆధారపడి ఉన్న వ్యవసాయరంగం బలపడితేనే దేశం బలపడుతుందని, పనిచేసే ప్రభుత్వానికి ప్రజల ఆశీస్సులు ఉండాలని ఆయన తెలిపారు.

క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయం: మంత్రి పువ్వాడ

- క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి పువ్వాడ అజయ్ కుమార్

ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): అందరినీ ప్రేమించాలి, శాంతి మార్గంలో నడవాలి, సేవాభావంతో మెలగాలి అన్న క్రీస్తు బోధనలు సర్వమానవాళికి ఆచరణీయమని రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో భాగంగా ఖమ్మం చర్చ్ కాంపౌండ్ సిఎస్ఐ చర్చ్ నందు జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ హాజరైయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ముందుగా రాష్ట్ర ప్రజలకు, క్రైస్తవ సోదర, సోదరీమణులకు మంత్రి పువ్వాడ క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. ప్రేమా భావాన్ని, సేవాతత్పరతను , క్షమా గుణాన్నీ బోధించిన క్రీస్తు జన్మదినం క్రైస్తవులకు అత్యంత సంతోషకరమైన రోజు అని పేర్కొన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా ఘనంగా జరుపుకునేది క్రిస్మస్ పండుగ ఒక్కటే అని, క్రిస్మస్ పండుగను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించడం దేశంలో ఎక్కడ లేదని తెలంగాణ రాష్ట్రంలో మాత్రమే ఉందన్నారు. ఈ పర్వదినం సందర్భంగా రాష్ట్రంలోని పేద క్రిస్టియన్లకు ప్రభుత్వం కానుకగా బట్టలు పంపిణీ చేస్తున్నదని తెలిపారు. కుటుంబ సమేతంగా సుఖసంతోషాలతో క్రిస్మస్ వేడుక జరుపుకోవాలని ఆకాంక్షించారు. యేసు క్రీస్తు దీవెనలు ప్రతి ఒక్కరికీ లభించాలని, అందరూ సంతోషంగా జీవించాలని ప్రార్థించారు.

అన్ని మతాల సారం మానవత్వమే, అన్ని మతాలకు దేవుడు ఒక్కడే అన్న ఏసుక్రీస్తు ప్రభోదం మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ తెలంగాణ రాష్ట్రం వచ్చాక అన్ని మతాలను సమాన దృష్టితో చూస్తూ అన్ని మతాల ముఖ్య పండగలను అధికారికంగా నిర్వహిస్తున్నారని తెలిపారు.

క్రిస్మస్ పర్వదినం సందర్భంగా దాదాపు 2 లక్షల 85వేల మంది క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు నూతన బట్టలిచ్చి, విందు ఇస్తున్న గొప్ప సంస్కృతిని నెలకొల్పిన ఏకైక ముఖ్యమంత్రి కేసిఆర్ అని అన్నారు. అంతే కాకుండా క్రిస్టియన్ మైనారిటీ సోదరుల ఆత్మగౌరవం పెంపొందించేలా వారికి 2 ఎకరాల స్థలంలో 10 కోట్ల రూపాయలతో క్రిస్టియన్ భవనం నిర్మించడానికి కూడా శంకుస్థాపన చేశారన్నారు. గతంలో ఎప్పుడూ లేనివిధంగా చర్చిల నిర్మాణానికి, మరమ్మత్తులకు, ఆధునీకరణకు, మౌలిక వసతుల ఏర్పాటుకు ప్రభుత్వ నిధులు ఖర్చు పెట్టేందుకు అనుమతినిచ్చిన ఏకైక ప్రభుత్వం కూడా తెలంగాణ అని తెలిపారు. క్రిస్టియన్ విద్యార్థులు నాణ్యమైన విద్య పొందేందుకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో అడ్మిషన్లు ఇస్తున్నారని, విదేశాల్లో విద్య అభ్యసించేందుకు ఓవర్సీస్ స్కాలర్ షిప్ 20 లక్షల రూపాయలు అందిస్తున్నారని తెలిపారు.

క్రిస్టియన్ యువతకు ఉపాధి కల్పించేందుకు డ్రైవర్ ఎంపవర్ మెంట్ కింద 60 శాతం సబ్సిడీతో కార్లను అందిస్తున్నారని, ఉపాధి శిక్షణ ఇస్తున్నారని, 10 లక్షల వరకు సబ్సిడీ అందేలా బ్యాంకు లింకేజీతో రుణాలు కల్పిస్తున్నారని తెలిపారు. ఇప్పటి వరకు 1718 మందికి 19 కోట్ల రూపాయలను సబ్సిడీగా అందించిందన్నారు.

జెరూసలేంకు వెళ్ళే క్రిస్టయన్ భక్తులకు ప్రయాణ వసతులు కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం కూడా తెలంగాణ అన్నారు. టీఎస్ ప్రైమ్ కింద క్రిస్టియన్ మైనారిటీ యువతను పారిశ్రామికవేత్తలుగా తయారు చేస్తున్నారని, ఐటి పారిశ్రామిక వేత్తల కోసం ఐటి పార్కులు ఏర్పాటు చేస్తున్నామన్నారు.

ఇలా క్రిస్టియన్ మైనారిటీల సర్వతోముఖాభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో కృషి చేస్తోందని, దీనిని క్రిస్టియన్లందరూ గుర్తించి కేసిఆర్ కి మద్దతుగా నిలబడాలని కోరారు. మరోసారి క్రిస్టియన్ సోదర, సోదరీమణులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

కార్యక్రమంలో మేయర్ పునుకొల్లు నీరజ, ఏఎంసి చైర్మన్ లక్ష్మీ ప్రసన్న, చర్చ్ సెక్రటరీ సుధాకర్, కార్పొరేటర్లు బిజీ క్లెమెంట్, పల్లా రోజ్ లీనా, కమిటీ సభ్యులు ఇ. కిషోర్, పల్లా శేఖర్, తోకల ప్రవీణ్, పల్లా కిషోర్ తదితరులు ఉన్నారు.

చారిత్రక మెదక్ చర్చిలో కన్నుల పండువగా క్రిస్మస్ వేడుకలు

మెదక్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);: చారిత్రక మెదక్ సీఎస్ఐ చర్చిలో క్రిస్మస్ వేడుకలు కన్నుల పండువగా జరుగుతున్నాయి. ఉదయం 4.30 గంటలకు మొదటి ఆరాధన నిర్వహించారు. ఏసు క్రీస్తు పుట్టిన రోజు వేడుకల్లో భాగంగా శిలువను ఊరేగింపుగా తీపుకొచ్చి చర్చిలోని ప్రధాన వేదికపై ప్రతిష్ఠించారు. బిషప్ రెవరెండ్ ఏసీ సాలోమన్‌రాజ్ భక్తులకు దైవ సందేశాన్ని అందించారు. ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకుంటున్న వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 9.30 గంటలకు రెండో ఆరాధనలో చర్చి ప్రెసిబెటరీ ఇన్‌చార్జి రెవరెండ్ జార్జి ఎబినైజర్ రాజు భక్తులకు సందేశం చేయనున్నారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పాస్టర్లు భక్తులకు దీవెనలు అందజేస్తారు. ఇందుకోసం సికింద్రాబాద్ నుంచి పాస్టర్లు వచ్చారు. రాత్రి 9 గంటల వరకు చర్చి తెరిచే ఉంటుంది. క్రిస్మస్ వేడుకలకు మెదక్ డయాసిస్ పరిధిలోని పాత ఉమ్మడి జిల్లాలైన మెదక్, హైదరాబాద్, రంగారెడ్డి, ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలకు చెందిన క్రైస్తవ సోదరులు పెద్దఎత్తున తరలివచ్చారు.పూర్తిగా రాతితో నిర్మించిన చర్చి మెయిన్ టవర్, కమాన్‌లను, చర్చి ప్రాంగణాన్ని, చర్చిలో బిషప్, గురువులు కూర్చునే ప్రధాన వేదికను అందంగా అలంకరించారు. భారీ సైజు క్రిస్మస్ ట్రీని ఏర్పాటు చేశారు. క్రీస్తు వృత్తాంతాన్ని భక్తుల కళ్లకు కట్టేలా పశువుల పాకను ఏర్పాటు చేశారు.

పంచానికి శాంతి సందేశాన్ని అందించిన దివ్య స్వరూపుడు యేసు

- క్రిస్మస్ వేడుకల్లో మాజీ ఎంపీ పొంగులేటి

ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): ప్రపంచానికి ప్రేమ, కరుణ, దయతత్వాన్ని పంచి... లోకానికి శాంతి సందేశాన్ని అందించిన దివ్య స్వరూపుడు యేసు క్రీస్తు అని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, ఖమ్మం మాజీ పార్లమెంట్ సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేర్కొన్నారు. ఉమ్మడి ఖమ్మంజిల్లా వ్యాప్తంగా ఆదివారం జరిగిన క్రిస్మస్ వేడుకల్లో పలు చోట్ల పొంగులేటి హాజరైయ్యారు. ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఖమ్మం నగరం శ్రీనివాసనగర్లోని రత్నగార్డెన్స్, మౌంట్వ్యూ ఆర్సీఎం చర్చిలో, కరుణగిరి చర్చిలో, వైరారోడ్ లోని ఆర్సీఎం చర్చిలో, కొత్తగూడెం సీఎస్ఐ చర్చిలో, పాల్వంచ సీఎస్ఐ చర్చిలో, ఇల్లందులోని ఎలీషాబాబా చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని కేక్కు కట్చేసి వేడుకలను ప్రారంభించారు. అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడారు. లోకంలో సమస్త ప్రజలందరూ శాంతియుతంగా జీవించాలని ఆయన ఆకాంక్షించారు. పండుగ సందర్భంగా ప్రజలందరి హృదయాలు ఆనందం, సంతోషంతో నిండాలని, భగవంతుని కరుణా కటాక్షాలు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. క్రైస్తవం అంటే... పక్కవారికి ప్రేమను పంచడం, తనకు తాను త్యాగం చేసుకోవడం, క్షమించడం అని అన్నారు. ఈ సందర్భంగా ఆయా చర్చిల పాస్టర్లు, ఫాదర్లు, బిషప్ లు ప్రత్యేక ప్రార్థనల అనంతరం పొంగులేటిని ఘనంగా సత్కారించారు. క్రిస్మస్ వేడుకలతో పాటు పలు ప్రయివేటు కార్యక్రమాల్లోనూ పొంగులేటి పాల్గొన్నారు.

ఈ పర్యటనలో పొంగులేటి వెంట బీఆర్ఎస్ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, రాష్ట్ర నాయకులు పూకంటి గోపాలరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య, వైస్ ఛైర్మన్ కంచర్ల చంద్రశేఖర్ రావు, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, బొమ్మెర రామ్మూర్తి, ఆళ్ల మురళి, ఖమ్మం నగర కార్పొరేటర్లు దొడ్డా నగేష్, మలీదు జగన్, దుంపల రవికుమార్, మైనారిటీ నాయకులు షేక్ ఇమామ్ భాయ్, చింతమళ్ల గురుమూర్తి, మియాభాయ్, ఎయిర్టెల్ నరసింహారావు, బోడా శ్రావణ్ కుమార్, గురుప్రసాద్, బి.ఆదిత్య, ఫయాజ్, ఖమ్మం రూరల్ మండల నాయకులు అజ్మీరా అశోక్ నాయక్, మద్ది కిశోర్ రెడ్డి, తిప్ప

అమ్మాయిలకు ఆత్మ రక్షణ అవసరము
- ఆర్డీవో ఆనంద్ కుమార్

కరీంనగర్, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): ఒకినావా మార్షల్ ఆర్ట్స్ అకాడమీ ఆదివారం స్థానిక సిద్ధార్థ హైస్కూల్, భగత్ నగర్ లో నిర్వహించిన కరాటే పోటీ పరీక్షలలో సుమారు 120 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొని కరాటేలోని వివిధ స్థాయి బెల్టులను సర్టిఫికేట్లను సాధించినట్లు, వీరందరు కరాటే శిక్షకుడు పుల్లూరి శ్రీనివాస్ శిక్షణలో శిక్షణ పొందినట్లు ఒకినావా కరాటే సంస్థల చీఫ్ ఎగ్జామినర్ కె. వసంత్ కుమార్ తెలిపారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన స్థానిక ఆర్.డి.ఓ. శ్రీ ఆనంద్ కుమార్ గ మాట్లాడుతూ. కరాటే శిక్షణ అనేది ఈ ప్రస్తుత పరిస్థితులలో ప్రతి అమ్మాయి శిక్షణ పొంది ఉండాలని తమకు తాము రక్షించుకునే ఈ ఆత్మ రక్షణకు ఉపయోగపడే ఈ యుద్ధ విద్య విద్యార్థిని విద్యార్థులకు ఎంతో అవసరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికవర్ హాస్పిటల్స్ కరీంనగర్ బ్రాంచి మేనేజర్ జి. కిరణ్, సిద్ధార్థ విద్యాసంస్థల డైరెక్టర్ దాసరి శ్రీపాల్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ప్రదర్శించిన విన్యాసాలు స్పారింగ్ కటాస్, డబల్ నాంచక్ ఆహుతులను ఆకట్టుకోగా కరాటేలో స్థాయిని తెలిపే బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులు తేజస్ రెడ్డి, బ్లాక్ బెల్ట్ 2 వ డిగ్రీ ప్రణవ సాయి చైతన్యలు బ్యాక్ బెల్ట్ 1వ డిగ్రీ సాధించినట్లు చీఫ్ ఎగ్జామినర్ జె. వసంత్ కుమార్ తెలిపారు. విద్యార్థిని విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా కరాటే బెల్టులను సర్టిఫికేట్లను అందచేయడం జరిగింది..

క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): వేములవాడ పట్టణం తిప్పాపురం ఫేయిత్ బాప్టిస్ట్ చర్చి లో క్రిస్మస్ వేడుకలను ఆదివారం క్రైస్తవ సోదరులు ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ వేడుకలో రాజన్న సిరిసిల్ల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆది శ్రీనివాస్ పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ..క్రిస్మస్ పర్వదిన సందర్భంగా అందరికి మంచి జరగాలని అందరూ ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని, లోక కళ్యాణం జరగాలని ఆయన వేడుకున్నారు. వారి వెంట జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి చంద్రగిరి శ్రీనివాస్ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అక్కనపెల్లి నరేష్, పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కనికరపు రాకేష్, ఎస్ టి సెల్ టౌన్ ప్రెసిడెంట్ పల్లకొండ అమర్, కొలకని రాజు, మరియు పాస్టర్లు, భక్తులు తదితరులు ఉన్నారు.

నేపాల్ తదుపరి ప్రధాని ప్రచండ.. తానే ప్రధాని అభ్యర్థినంటూ అధ్యక్షురాలికి అర్జీ

ఖాట్మండు, డిసెంబర్ 25:నేపాల్‌లో రాజకీయ అనిశ్చితికి తెరపడింది. ఆ దేశ తదుపరి ప్రధానిగా పుష్పకమల్ దహల్ (ప్రచండ) మరోసారి పగ్గాలు చేపట్టబోతున్నారు. నేపాల్‌లో ప్రభుత్వ ఏర్పాటుపై ఇవాళ ఆరు పార్టీల సంకీర్ణం సమావేశమైంది. ఈ సమావేశంలో ఆరు పార్టీల మధ్య ప్రభుత్వం ఏర్పాటుపై ఏకాభిప్రాయం కుదిరింది. దాంతో ప్రచండ నేతృత్వంలో తాము ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని సమావేశం అనంతరం సంకీర్ణ పార్టీల నేతలు ప్రకటించారు.సమావేశంలో కుదిరిన ఒప్పందం ప్రకారం.. పుష్పకమల్ దహల్ మొదటి రెండున్నరేండ్లు ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఆ తర్వాత రెండున్నరేండ్లు సీపీఎన్-యూఎంఎల్ కూటమి ప్రధాని పదవి చేపట్టనుంది. అంటే మాజీ ప్రధాని కేపీ శర్మ ఓలి మరోసారి ప్రధాని పదవిని చేపట్టే అవకాశం ఉన్నది. సమావేశం అనంతరం కమ్యూనిస్ట్ పార్టీ ఆఫ్ నేపాల్ (మావోయిస్టు సెంటర్) నేత బర్షమాన్ పున్ ఈ వివరాలను మీడియాకు వెల్లడించారు.ఆరు పార్టీల సంకీర్ణం ప్రచండ నేతృత్వంలో ప్రభుత్వ ఏర్పాటుకు అంగీకరించడంతో ఆయన నేపాల్ అధ్యక్ష కార్యాలయానికి వెళ్లి అధ్యక్షురాలు విద్యాదేవి భండారీని కలిశారు. ఆరు పార్టీల సంకీర్ణం తరఫున ప్రధాని అభ్యర్థిని తానేనని, తాను ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయబోతున్నానని అధ్యక్షురాలికి అర్జీ పెట్టుకున్నారు. ఆమె ఆమోదంతో ప్రచండ నేపాల్‌కు మరోసారి ప్రధాని కాబోతున్నారు.కొత్త సంకీర్ణంలో.. సీపీఎన్-యూఎంఎల్‌కు 78 మంది, మావోయిస్ట్ సెంటర్‌కు 32 మంది, రాష్ట్రీయ స్వతంత్ర పార్టీకి 20 మంది, రాష్ట్రీయ ప్రజాతంత్ర పార్టీకి 14 మంది, జనతా సమాజ్‌వాది పార్టీకి 12 మంది, జనమత్ పార్టీకి ఆరుగురు, నాగరిక్ ఉన్ముక్త్ పార్టీకి నలుగురు ఎంపీల బలం ఉంది. దాంతో మొత్తం ఎంపీల బలం 166గా ఉన్నది.

నాంపల్లిలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు...
-పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి.

రాజన్న సిరిసిల్ల, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): కరుణామయుడు, శాంతిదూత యేసుక్రీస్తు జన్మదినం సందర్భంగా నిర్వహించే క్రిస్మస్ వేడుకలు ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ మున్సిపల్ పరిధిలోని నాంపల్లి యేసు అడుగుజాడలు ప్రార్థన మందిరంలో ఘనంగా జరిగాయి. ఉదయానే స్నానమాచరించిన క్రైస్తవులు కొత్త దుస్తులు ధరించి చర్చిలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. వేకువజామున ఐదు గంటలకు మొదటి ఆరాధనతో క్రిస్మస్ వేడుకలు ప్రారంభమయ్యాయి. ఉదయం పది గంటలకు రెండవ ఆరాధన నిర్వహించారు. చర్చి ఫాస్టర్లు జాన్ వెస్లీ, ప్రసాద్ లు దైవ సందేశాన్ని క్రైస్తవ భక్తులకు అందించారు. ప్రత్యేక ప్రార్థనల అనంతరం క్రైస్తవులు ఒకరికొకరు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు.

క్రిస్మస్ వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్ పర్సన్ మాధవి

నాంపల్లి యేసు అడుగుజాడలు చర్చిలో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో మున్సిపల్ చైర్ పర్సన్ రామతీర్థపు మాధవి రాజు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. క్రీస్తు ప్రేమ కరుణ, శాంతి అనే సుగుణాలను బోధించారని ఆయన బోధనలు ప్రపంచాన్ని ప్రభావితం చేశాయని అన్నారు. ప్రజలందరిపై ఏసుక్రీస్తు కృపాకటాక్షాలు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటు క్రిస్టమస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులందరికి శుభాకాంక్షలు తెలియజేశారు.అనంతరం ప్రభుత్వం అందించే గిఫ్ట్ ప్యాక్ లను క్రిస్టియన్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ,కౌన్సిలర్ లు కళ్యాణి శేఖర్, జడలలక్ష్మి-శ్రీనివాస్, నరాల శేఖర్,. కోఆప్షన్ సభ్యుల నీవటి సువర్ణ, మల్లేశం, టిఆర్ఎస్ నాయకులు పుల్కం రాజు, పొలాస నరేందర్,పాస్టర్లు, పెద్దఎత్తున సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే రాములు నాయక్

ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఆర్.సి.యం చర్చి ప్రాంతానికి చెందిన ప్రముఖ జర్నలిస్ట్ సూతకాని శ్రీకాంత్ ఆధ్వర్యంలో గత 15 సంవత్సరాలుగా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించబడుతున్నాయి. దానిలో భాగంగానే ఈ సంవత్సరం కూడా సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ ముఖ్య అతిథిగా పాల్గొని క్రిస్మస్ కేకును కట్ చేసి ప్రతి ఒక్కరికి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేస్తూ గత కొన్ని సంవత్సరాలుగా ఈ యొక్క కార్యక్రమాన్ని చేపడుతున్న సూతకానీ శ్రీకాంత్ ని ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ ఇటువంటి మంచి కార్యక్రమాలు చేస్తున్నటువంటి వారికి అన్ని విధాలుగా తోడుగా ఉండాలని తెలియజేశారు. వైరా శాసనసభ్యులు లావుడియ రాములు నాయక్ వైరా పట్టణంలోని వివిధ చర్చిలలో జరిగినటువంటి క్రిస్మస్ పండగ కార్యక్రమాలలో పాల్గొని ప్రతి ఒక్కరికి క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.

హనుమాన్ బజారులోని పాస్టర్ జాషువా చర్చి నందు పాల్గొని క్రిస్మస్ సందేశం తెలియజేసారు. చర్చి వారి సహకారంతో వృద్ధులందరికీ చర్చి వారి ఆధ్వర్యంలో ఎమ్మెల్యే చేతుల మీదుగా దుప్పట్ల పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా పాస్టర్ డేవిడ్ రాజు, చర్చి నందు పనితి సైదులు, ఆధ్వర్యంలో పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని తెలియజేసి క్రీస్తు ప్రభువు యొక్క ముఖ్య ఉద్దేశం క్రీస్తు ప్రభువు చూపిన ప్రేమ ఓర్పు సహనం మనందరికీ ఆదర్శమని తెలియజేశారు. అంతట మహోన్నతమైన ప్రభువు మనకు ఎంతో ఆదర్శమని వారి యొక్క మార్గంలో నడిచి వారి జీవించిన జీవన విధానాన్ని మనం అలవర్చుకోవాలని కొనియాడి వారి యొక్క ఆశీస్సులు అందుకోబట్టి నేను కూడా ఆదివారం ఒక ఎమ్మెల్యేగా మీ ముందు నిలుచున్నానని వారి యొక్క భక్తిని ప్రేమను తెలియజేశారు. ఇందులో భాగంగా చర్చి పాస్టర్ డేవిడ్ రాజు, ఎమ్మెల్యేని శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేతో పాటు రాష్ట్ర మార్కెట్ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, వైరా మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైస్ చైర్మన్ ముల్లపాటి సీతారాములు, జిల్లా దిశా కమిటీ సభ్యులు కట్టా కృష్ణార్జున్ రావ్, ఆత్మ కమిటీ చైర్మన్ కోసూరి శ్రీనివాసరావు, డాక్టర్ కాపా మురళీకృష్ణ, కౌన్సిలర్ వనమా విశ్వేశ్వరరావు, కౌన్సిలర్ లక్ష్మీబాయి, పట్టణ అధ్యక్షులు ధార్న రాజశేఖర్, మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ మిట్టపల్లి నాగేశ్వరరావు, పట్టణ నాయకులు మరియు సోషల్ మీడియా కోఆర్డినేటర్ మోటపోతుల సురేష్, పోలా శ్రీనివాసరావు, ఎంపిపి వేల్పుల పావని, జెడ్పిటిసి నంబూరి కనకదుర్గ, మండల అధ్యక్షులు బాణాల వెంకటేశ్వరరావు, కోప్పిల తంబి, దేవేందర్, తిరుపతి, శ్రీను, కోటేశ్వరరావు, సోషల్ మీడియా కోఆర్డినేటర్ నరేష్, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కుట్రలను బయటపెట్టినందుకే ఈడీ నోటీసులు : ఎమ్మెల్యే రోహిత్‌రెడ్డి

హైదరాబాద్, డిసెంబర్ 25: బీజేపీ కుట్రలను బయటపెట్టినందుకే తనకు ఈడీ నోటీసులు జారీ చేసిందని ఎమ్మెల్యే పైలెట్ రోహిత్‌రెడ్డి ఆరోపించారు. తెలంగాణభవన్ ఆదివారం మీడియా సమావేశం నిర్వహించారు. బీజేపీ జాతీయ నాయకులు నోటీసులు వెళ్లడంతో తనను ఇబ్బందులకు గురి చేయాలని చూస్తున్నారని, టీఆర్ఎస్ పార్టీ బీఆర్ఎస్‌గా మారడాన్ని భరించలేక తమపై దర్యాప్తు సంస్థలను బీజేపీ ప్రయోగిస్తోందని విమర్శించారు. ఈడీ ద్వారా నోటీసు పంపి.. అందులో ఏ కేసు గురించి అడుగలేదని, వ్యక్తిగత సమాచారం, ఆస్తులకు సంబంధించి వివరాలు అడిగారని తెలిపారు. మొదటి రోజు ఆరు గంటలు విచారించారని, ఏ కేసు విషయంలో విచారిస్తున్నారో చెప్పలేదని, ఎలక్షన్ అఫిడవిట్ గురించి సమాచారం అడిగారని చెప్పారు. రెండో రోజు ఎమ్మెల్యేల కొనుగోలు గురించి అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇచ్చానని చెప్పారు. కేసుకు సంబంధంలేని అభిషేక్‌ను విచారించారని, పొంతన లేని వివరాలను అడిగారని ఆరోపించారు.

తనను భయభ్రాంతులకు గురిచేసి లొంగదీసుకోవాలని చూస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసులో ఫిర్యాదుదారుడిగా ఉన్న తననే విచారించడం విడ్డూరంగా ఉందని, తనతో పాటు అభిషేక్‌ను విచారిస్తే వారికి కావాల్సింది దొరకలేదన్నారు. తాజాగా నందకుమార్‌ను విచారిస్తున్నారని, ఏదో విధంగా నందకుమార్ స్టేట్‌మెంట్ తీసుకొని తనను ఇరికించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. దొంగే దొంగ అన్నట్లు బీజేపీ వ్యవహారం ఉందని, బీజేపీకి అనుకూలంగా నందు వాంగ్మూలం తీసుకోవాలని ఈడీ ప్రయత్నిస్తుందని, ఈ మేరకు తనకు సమాచారం ఉందని రోహిత్‌రెడ్డి పేర్కొన్నారు. తననే నేరస్థుడిగా చూపేలా నందకుమార్ నుంచి స్టేట్‌మెంట్ రికార్డ్ చేస్తారన్నారు. తనతో పాటు కుటుంబాన్ని ఇబ్బంది పెట్టి వ్యక్తిగత ఇమేజ్‌ను దెబ్బతీయాలని చూస్తే ఎట్టి పరిస్థితుల్లో తగ్గేది లేదని స్పష్టం చేశారు.

ప్రయత్నం బెడిసికొట్టే సరికి ఓర్వలేక..

ఎనిమిది రాష్ట్రాల్లో దొంగ దారిలో ప్రభుత్వాలను పడగొట్టారని, తెలంగాణలో ప్రయత్నం బెడిసికొట్టే సరికి బీజేపీ ఓర్వలేకపోతుందన్నారు. ఎన్ని కేసులతో భయపట్టినా, బీజేపీకి భయపడేది లేదన్నారు. ఈడీ నోటీసులు, నందకుమార్ కస్టడీపై హైకోర్టులో రిట్ పిటిషన్ వేయనున్నట్లు తెలిపిన ఆయన.. బీఎల్ సంతోష్, తుషార్ సిట్ విచారణకు ఎందుకు రావడం లేదని ప్రశ్నించారు. తప్పు చేయకుండా ఎందుకు భయపడుతున్నారని నిలదీశారు. మనీలాండరింగ్ జరగనప్పటికీ ఈడీ ప్రశ్నిస్తోందని, తన పరిధిలోకి రాని కేసును ఈడీ ఎందుకు టేకాఫ్ చేసిందని ఆరోపించారు. రాష్ట్రంలో ఏం జరుగుతుందో ప్రజలకు తెలియాలని, ఇది ప్రజాసమస్య అన్నారు. రాష్ట్రాన్ని బంగారు తెలంగాణా తీసుకువెళుతుంటే.. అభివృద్ధిని చూడలేక కుట్రలు పన్నుతున్నారని, ప్రజాస్వామ్యం ఎటువెళ్తుందో అందరూ ఆలోచించాలని, బీజేపీ అరాచకాలను గమనించాలన్నారు. తెలంగాణ సమామంతా ఏకమైన బీజేపీ కుట్రలను తిప్పికొట్టాలన్నారు.

మార్చి 31న చివరి డెడ్‌లైన్.. ఆధార్‌తో లింకవ్వకపోతే పాన్‌కార్డు చెల్లదు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25: డిసెంబర్ 24: పాన్‌కార్డుతో ఆధార్ లింక్ గడువును మరోసారి పెంచేది లేదని ఆదాయ పన్ను శాఖ స్పష్టంచేసింది. మార్చి 31లోగా ఆధార్‌తో లింక్ చేయకుంటే పాన్ కార్డు చెల్లదని స్పష్టంచేసింది. తప్పనిసరిగా ఆధార్‌తో పాన్‌ను వెంటనే లింక్ చేయాలని, ఆలస్యం చేయవద్దని ప్రజలకు సూచించింది ఆదాయ పన్ను శాఖ.

ఆదాయ పన్ను చట్టం 1961 ప్రకారం పాన్ కార్డు కలిగినవారంతా తప్పనిసరిగా 2023 మార్చిలోగా ఆధార్‌తో అనుసంధానం చేయాలని స్పష్టం చేసింది. లేకపోతే 2023 ఏప్రిల్ 1 నుంచి ఆ పాన్ కార్డు చెల్లదని తాజాగా జారీ చేసిన నోటిఫికేషన్‌లో పేర్కొంది. మరోవైపు, గతంలో కేంద్ర ఆర్థిక శాఖ జారీచేసినట్టు అసోం, జమ్ము అండ్ కశ్మీర్, మేఘాలయ రాష్ట్రాల్లో ఉన్నవారికి మాత్రం మినహాయింపు కొనసాగుతున్నదని పేర్కొన్నది. ఒకవేళ పాన్ కార్డు రద్దయితే ఐటీ చట్టం ప్రకారం ఆర్థిక లావాదేవీలు జరిపే అర్హతను కోల్పోతారని కేంద్ర ప్రత్యక్ష పన్నుల బోర్డు(సీబీడీటీ) హెచ్చరించింది. అలాంటి వ్యక్తి ఐటీ రిటర్నులు దాఖలు చేయలేరు, పెండింగ్ రిటర్నులు ప్రాసెసింగ్ చేయలేరు, పెండింగ్ రిఫండ్‌లను కూడా పొందలేడని పేర్కొంది.

మెట్రో ట్రాక్‌పై పడిన మెడిసన్ డ్రోన్.. గంటసేపు నిలిచిన రైలు సర్వీసులు

న్యూఢిల్లీ, డిసెంబర్ 25:దేశ రాజధాని ఢిల్లీలో మెట్రో రైల్ సేవలకు ఇవాళ గంటపాటు అంతరాయం ఏర్పడింది. మెడిసిన్ సరఫరా చేసే ఓ డ్రోన్ విఫలమై మెట్రో ట్రాక్ మీద పడిపోవడంతో రైళ్లను నిలిపేశారు. ఆ తర్వాత ట్రాక్‌పై నుంచి డ్రోన్‌ను తొలగించి రైలు సర్వీసులను పునరుద్ధరించారు. ఈ క్రమంలో రైళ్ల రాకపోకలకు ఓ గంటపాటు అంతరాయం ఏర్పడింది.

మెడిసన్ డ్రోన్.. షాహీన్ బాగ్-బొటానికల్ గార్డెన్ మార్గంలోని జసోలా విహార్ మెట్రోస్టేషన్ సమీపంలో ట్రాక్‌పై పడిందని, దాంతో ప్రయాణికులకు ఎలాంటి హాని జరగకుండా మెట్రో రైళ్లను గంటపాటు నిలిపేసి డ్రోన్‌ను తొలగించామని, ఆ తర్వాత సర్వీసులను పునరుద్ధరించామని ఢిల్లీ పోలీసులు తెలిపారు.

క్రీస్తు బోధనలు స్ఫూర్తి దాయకం: సంద్ర



ఖమ్మం, డిసెంబర్ 25: (నేటినిజం ప్రతినిధి): లోక శాంతి కొరకు ఏసుక్రీస్తు చేసిన బోధనలు స్ఫూర్తిదాయకుని ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య అన్నారు. సత్తుపల్లి మండల పరిధిలోని కిష్టపురం గ్రామంలో లివింగ్ చర్చిలో ఘనంగా నిర్వహిస్తున్న క్రిస్మస్ వేడుకల్లో ఎమ్మెల్యే సంద్ర వెంకట వీరయ్య పాల్గొన్నారు. గ్రామానికి చెందిన నిరుపేద క్రైస్తవ కుటుంబాలకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పండగ కానుకగా అందించనున్న దుస్తులను ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య నిరుపేద కుటుంబాలకి పంపిణీ చేశారు. అనంతరం చర్చిలో నిర్వహించిన ప్రార్థనలో ప్రభువుని స్తుతించుకున్నారు. చర్చిలో కేక్ కట్ చేసి క్రిస్మస్ పండగ శుభాకాంక్షలు తెలిపారు. చర్చికి విచ్చేసిన ఎమ్మెల్యే సంద్ర వెంకటవీరయ్య ని చర్చ్ నిర్వహకులు శాలువాతో సత్కరించి ధన్యవాదాలు తెలిపారు.

కూకట్‌పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలో ఉచిత వైద్య శిబిరం

హైదరాబాద్ డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూస్);హైదరాబాద్ కూకట్పల్లి హౌసింగ్ బోర్డ్ కాలనీలోని టెంపుల్ బస్టాండ్ వద్దగల శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ట్రస్ట్ ఆదిలీల ఫౌండేషన్ మాతృదేవోభవ సత్సంగ్ దాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్ రైట్ కేర్ సంస్థల ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరము మరియు ఘంటసాల శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఘంటసాల భక్తి సంగీత కార్యక్రమం అవధాన కార్యక్రమం జరిగినది. కార్యక్రమంలో డాక్టర్ ఆదినారాయణ ఆదిలీల ఫౌండేషన్ అధ్యక్షులు కేబి శ్రీధర్ మాతృదేవో సత్సంగ్ అధ్యక్షులు ఆళ్ల రామకృష్ణ రిటైర్డ్ జనరల్ మేనేజర్ ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ టెంపుల్ సెక్రటరీ పాండురంగ చారి డాక్టర్ కే శ్రీనివాస్ రెడ్డి నీతవో ధాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ డెక్కన్ విజన్ ఐ కేర్ సంస్థ ఘంటసాల అవధాన కార్యక్రమం నిర్వాహకులు డాక్టర్ రహమతుల్లా సంఘ సేవకులు విజయ దేవి అరుణ రెడ్డి వాణి నేతాజీ తదితరులు పాల్గొని ఘంటసాల కు భారతరత్న ఇవ్వాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా దాన్వి మల్టీ స్పెషాలిటీ క్లినిక్స్ ఉచితంగా మాస్కుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా బ్రహ్మంగారి టెంపుల్ యజమాన్యం డాక్టర్లను టెక్నిషన్స్ ను గాయకులను కళాకారులను ఘనంగా సత్కరించారు.

దేశాభివృద్ధి పరంగా ముందుచూపుతో వ్యవహరించిన వాజ్‌పేయి
- రాష్ట్ర గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్
-రాజ్ భవన్ లో ఘనంగా 'సుపరిపాలన దినోత్సవం'

అమరావతి డిసెంబర్ 25 (ఎక్స్ ప్రెస్ న్యూ స్);దేశ మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి భారత దేశ అభివృద్ధి కోసం ఎంతో ముందు చూపుతో వ్యవహరించారని ఆంధ్రప్రదేశ్ గవర్నర్ మాననీయ బిశ్వభూషణ్ హరిచందన్ అన్నారు. వాజ్‌పేయి జయంతిని విజయవాడ రాజ్ భవన్ వేదికగా ఆదివారం 'సుపరిపాలన దినోత్సవం' వేడుకలను ఘనంగా నిర్వహించారు. దర్బార్ హాల్‌లో జరిగిన కార్యక్రమంలో గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ దేశానికి అవసరమైన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో పాటు దేశ రక్షణ అవసరాల పరంగానూ అటల్ ఎక్కడా రాజీ పడలేదన్నారు. దేశాభివృద్ధికి వాజ్‌పేయి చేసిన కృషి మరువలేనిదని 'స్వర్ణ చతుర్భుజి'ని ప్రారంభించి దేశంలో మౌలిక సదుపాయాల అభివృద్ధికి మార్గం చూపారన్నారు. నాలుగు మెట్రోపాలిటన్ నగరాలను కలుపుతూ ఏర్పాటు చేసిన హైస్పీడ్ జాతీయ రహదారుల ప్రాజెక్ట్ ఫలాలను ఇప్పుడు ప్రజలు ఆస్వాదిస్తున్నారన్నారు. 60 ఏళ్లు పైబడిన పేద వృద్ధులకు 10 కిలోల బియ్యం ఉచితంగా పంపిణీ చేసి సంక్షేమ రంగంలో కొత్తవరవడిని సృష్టించారన్నారు. వాజ్‌పేయి గొప్ప వక్త అన్న గవర్నర్, ఆయన ప్రసంగిస్తున్నప్పుడు లక్షలాది మంది ప్రజలు మంత్రముగ్ధులయ్యేవరన్నారు. గ్రామీణ గ్రామాలను కలుపుతూ ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, ప్రాథమిక, మాధ్యమిక విద్య నాణ్యతను పెంపొందించేందుకు సర్వశిక్షా అభియాన్ వంటి ఎన్నో ప్రతిష్టాత్మక ప్రాజెక్టులు వాజ్‌పేయి హయాంలో ప్రారంభమయ్యాయన్నారు. అణుపరీక్షల వేళ ప్రపంచంలోని పెద్ద శక్తులు వాజ్‌పేయిపై విరుచుకుపడగా తొలుత నిశ్శబ్దంగా ఉన్న ఆయన ఐదు పరీక్షలను విజయవంతంగా పూర్తిచేసిన తరువాత అణుశక్తి దేశంగా భారత్ ను ప్రకటించారని గుర్తుచేసారు. ఏ దేశంపైనా దాడి చేసే ఉద్దేశం భారత్‌కు లేదని, అదేరీతిన భారత్‌పై దాడి చేసే సాహసం ఏ దేశమూ చెయ్యబోదని స్పష్టం చేసారని వివరించారు. నాడు ప్రపంచ దేశాలు విధించిన ఆర్థిక ఆంక్షలను సైతం సమర్థవంతంగా ఎదుర్కొని, ఉన్న వనరులతో దేశాన్ని ఏలా నిర్మించుకోగలుగుతామన్నదానిని చేసి పారన్నారు. వాజ్ పేయి ధైర్యవంతమైన చర్యల ఫలితంగా ప్రవాస భారతీయులు గర్వంగా, గౌరవంగా జీవించగలుగుతున్నారని గవర్నర్ హరిచందన్ పేర్కొన్నారు. అణుపరీక్షల తరువాత పశ్చాత్తాపం పొందిన పెద్ద శక్తులు ప్రపంచ సమస్యల పరిష్కారానికి భారత్ జోక్యాన్ని స్వాగతించాయన్నారు. ఫలితంగా అమెరికా పర్యటనకు ఆ అధ్యక్షుడి నుండి వాజ్‌పేయికి తొలి ఆహ్వానం అందిందన్నారు. మాజీ ప్రధాని దివంగత అటల్ బిహారీ వాజ్‌పేయి గౌరవార్థం ప్రభుత్వంలో పారదర్శకత, జవాబుదారీతనం పెంపొందిస్తూ, వారికి అవగాహన కల్పించడానికి 'సుపరిపాలన దినోత్సవం' జరుపుకుంటున్నామన్నారు. సమాజంలో అవినీతికి చోటు లేదని, ప్రతి ఒక్కరూ ఆనందం, గౌరవం, సమాన అవకాశాలతో జీవించే హక్కు ఉందన్న విషయాన్ని ఈ రోజు మనకు గుర్తు చేస్తుందన్నారు. కార్యక్రమంలో రాజ్‌భవన్ సంయుక్త కార్యదర్శి సూర్యప్రకాష్, ఉపకార్యదర్శి నారాయణ స్వామి, పలువురు మాజీ సైనికాధికారులు, ఇతర అధికారులు, రాజ్ భవన్ సిబ్బంది పాల్గొన్నారు.

Printed, Published and own ed by VEENADAS, at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telang ana. Published at SRT-74, Jaw ahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com.